మా కలం.. మీ గళం..

# మన గళం

RNI : APTEL/ 2017/74310

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | ఎడిటర్ : నంద కిషోర్ | సంపుటి : 08 | సంచిక : 75 | శనివారం | 23 - 08 - 2025 | పేజీలు: 8 | వెల: 4

## గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు



3లో..

### భారత్, చైనా మధ్య

## కీలక ముందడుగు

**- ఐదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత తెరుచుకున్న భారత్- చైనా సరిహద్దు వాణిజ్య మార్గాలు**



మన గళం, ఇంటర్నెట్ డెస్క్: భారత్, చైనా మధ్య సరిహద్దు ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో, ఇరు దేశాల మధ్య ఒక కీలకమైన సానుకూల పరిణామం చోటుచేసుకుంది. దాదాపు ఐదేళ్ల విరామం తర్వా త హిమాలయ ప్రాంతంలోని మూడు కీలక వాణిజ్య మార్గాలను తిరిగి ప్రారంభించాలని నిర్ణయించాయి. ఈ మేరకు వాణిజ్య కేంద్రాలు తెరుచుకున్నాయి. ఈ నిర్ణయం సరిహద్దు ప్రాంతాల ప్రజలకు, టిబెట్ ఆర్థిక వ్యవస్థకు, ఇరు దేశాల సంబంధాలకు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవల ఢిల్లీలో పర్యటించిన చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీతో జరిగిన చర్చల సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. దీని ప్రకారం, హిమాచల్ ప్రదేశ్‌లోని షిప్కిలా పాస్,

2 లో..



### ప్రభుత్వాన్ని జైలు నుంచి

## నడిపిస్తారా?

మన గళం డెస్క్ : బీహార్‌లోని గయాలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. అక్కడ ఆయన మాట్లాడుతూ.. జైలు నుంచి ఎందుకు ప్రభుత్వాన్ని నడపాలి అని ఆయన ప్రశ్నించారు. జైలు పాలైన పీఎం, సీఎం, మంత్రులెవరైనా.. తమ పదువులు కోల్పోయే రీతిలో ఇటీవల పార్లమెంట్‌లో ప్రభుత్వం బిల్లును ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఆ రాజ్యాంగ సవరణ బిల్లును ఉద్దేశిస్తూ మోదీ వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ ప్రభుత్వ ఉద్యోగిని 50 గంటల పాటు జైలులో వేస్తే, అప్పుడు ఆ వ్యక్తి తన

2 లో..

### వీధికుక్కలను స్టెరిలైజ్ చేసి..

## రిలీజ్ చేయండి



మన గళం, న్యూఢిల్లీ : వీధి కుక్కల అంశంలో సుప్రీంకోర్టు తన గత తీర్పును సవరించింది. వీధి కుక్కలను స్టెరిలైజ్ చేసి, వాటిని రిలీజ్ చేయాలని ఇవాళ అత్యున్నత న్యాయ స్థానం తన తాజా తీర్పులో ఆదేశించింది. ఢిల్లీలో ఎక్కడ నుంచి తీసుకెళ్లిన కుక్కలను, స్టెరిలైజ్ చేసిన తర్వాత వాటిని అక్కడే వదిలేయాలని కోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది. వీధి కుక్కలను షెల్టర్లలో వేయడం వల్ల.. ఆ షెల్టర్లు కిక్కిరిసిపోయాయని, దాని వల్ల వీధి కుక్కల ఆరోగ్యం ఆందోళనకరంగా మారినట్లు కోర్టు వెల్లడించింది. వ్యాక్సినేషన్ తర్వాత కుక్కలను రిలీజ్ చేయాలని సుప్రీంకోర్టు తన ఆదేశాల్లో స్పష్టం చేసింది. యానిమల్ బర్త్ కంట్రోల్ రూల్స్‌ను కఠినంగా అమలు చేయాలని కోర్టు పేర్కొన్నది. అయితే దూకుడు

2 లో..

### రాష్ట్రానికి ఆర్థిక సహాయాన్ని


# అందించాలని వినతి

**పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి!**



మన గళం, న్యూఢిల్లీ : ఏపీ సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. పలువురు కేంద్రమంత్రులతో వరుసగా సమావేశం అవుతూ రాష్ట్ర సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్తున్నారు. ఈ మేరకు రాష్ట్రానికి ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరుతున్నారు. ఇందులో భాగంగానే శుక్రవారం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం చంద్రబాబు భేటి అయ్యారు. రాష్ట్రంలో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందించవలసిందిగా కేంద్ర ఆర్థికమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఆంధ్రప్రదేశ్‌కు ఇప్పటివరకు ప్రత్యేక మూలధన పెట్టుబడి సహాయం పథకం కింద రూ. 2,010 కోట్లు లభించాయని తెలిపారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న మూలధన ప్రాజెక్టుల కోసం అదనంగా రూ. 5,000 కోట్లు కేటాయించాలని వినతి పత్రం సమర్పించారు. అలాగే 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సింగిల్ నోడల్ ఏజెన్సీ ప్రోత్సాహక పథకం మార్గదర్శకాల ప్రకారం రూ. 250 కోట్ల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలపై తగు ఉత్తర్వులు ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. తూర్పు ప్రాంత రాష్ట్రాల సమగ్రాభివృద్ధి కోసం కేంద్రం ప్రకటించిన పూర్వోదయ పథకాన్ని స్వాగతిస్తున్నామని చెప్పిన ముఖ్యమంత్రి ఈ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రయోజనం పొందగలదని తెలిపారు. దీని విధివిధానాలు రూపొందించి త్వరగా ఈ పథకాన్ని అమల్లోకి తేవాలని ముఖ్యమంత్రి కోరారు.

## మేమెలా మద్దతిస్తాం..



**- ఉప రాష్ట్రపతి ఎన్నికపై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు**

మన గళం, న్యూఢిల్లీ : ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రకటించిన తెలుగు అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి కాకుండా ఎన్డీయే ప్రకటించిన అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు మద్దతు ఇవ్వడంపై ఏపీ సీఎం చంద్రబాబు వివరణ ఇచ్చారు. టీడీపీ ఎన్నికల ముందు నుంచి ఎన్డీయే భాగస్వామ్య పక్షంగా ఉందని ఆయన తెలిపారు. కాబట్టి ఎన్డీయే అభ్యర్థికే తమ మద్దతు ఉంటుందని ఆయన

2 లో..

### ఈ నెల 25 నుంచి కొత్త

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**- ఏపీలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి రంగం సిద్ధం**
**- ఈ నెల 25వ తేదీన కార్యక్రమం ప్రారంభం**




మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ నెల 25వ తేదీన తొలి విడతగా తొమ్మిది జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ వివరాలను తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఈ కార్యక్రమాన్ని మొదటి దశలో

2 లో..

### సహస్ర హత్య కేసు చేధనలో

## కీలకంగా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్



మన గళం, హైదరాబాద్ : సహస్ర మర్డర్ మిస్టరీ వీడింది.. హంతకుడెవరో తేలిపోయింది.. పదేళ్ల బాలికను చంపింది పదో క్లాస్ కుర్రాడు. కత్తితో కసితీరా పొడిచి పొడిచి చంపాడు 15 ఏళ్ల టీనేజర్. ఊపిరి ఆగిపోయిన తర్వాత కూడా కత్తిపోట్లతో విరుచుకుపడ్డాడు. మీసాలు కూడా మొలవని బాలుడిలో ఇంత క్రూరత్వం చూసి పోలీసులే నివ్వరపోయారు. నో డౌట్.. సీన్ ఆఫ్ అఫెన్స్ చూసినా.. బాలుడి పేపర్ వర్క్ చూసినా వెబ్ సిరీస్‌ల ఎఫెక్ట్ ఏ

2 లో..



### ఆ ముగ్గురూ బీజేపీకి ఊడిగం చేసే

## బానిసలు

మన గళం, అమరావతి : వైసీపీ ముసుగు మళ్లీ తొలగించిందని.. లోనున్న కాషాయ కండువా మరసారి బయటపడిందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. బీజేపీకి వైసీపీ బీ టీమ్ అని నిజ నిర్ధారణ అయ్యిందని అన్నారు. వైఎస్ జగన్ ప్రధాని మోదీకి దత్తపుత్రుడే అని రాష్ట్ర ప్రజలకు కుండబద్దలు కొట్టినట్లు అర్థమైందని అన్నారు. ఇవాళ ప్రతిపక్షంలో ముసుగులో ఉన్నది మోదీ పక్షమేనని తేటతెల్లమైందని వైఎస్ షర్మిల అన్నారు. బీజేపీ కోసమే పనిచేసే పక్షమేనని రుజువైందని తెలిపారు. అందుకే బీజేపీ అంటే బాబు, జగన్ , పవన్ కల్యాణ్.. ఈ ముగ్గురు మోదీ తొత్తులే అని విమర్శించారు. బీజేపీకి ఊడిగం చేసే బానిసలే అని మండిపడ్డారు. టీడీపీ, జనసేన పార్టీలది తెరమీద పొత్తు అని.. వైసీపీది తెర వెనుక అక్రమ పొత్తు అని

2 లో..

## మంత్రి లోకేష్ కీలక ప్రకటన



### టీచర్ ఉద్యోగార్థులకు గుడ్ న్యూస్..

మన గళం, అమరావతి : ఇకపై టీచర్ పోస్టుల భర్తీకి ప్రతి ఏడాది డీఎస్సీ నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారాలోకేష్ స్పష్టం చేశారు. ప్రభుత్వ విద్యలో విద్యాప్రమాణాలను మెరుగుపర్చేందుకు గత 14నెలలుగా సమర్థవంతంగా సంస్కరణలు అమలు చేశామని ఉద్ఘాటించారు. ఫలితాలు రాబట్టే బాధ్యత అధికారులు, ఉపాధ్యాయులదేనని దిశానిర్దేశం చేశారు. దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో కీలక మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని నొక్కిచెప్పారు. అమరావతిలో ఏడాదిలోగా సెంట్రల్ లైబ్రరీ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. విద్యాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ ఇవాళ(శుక్రవారం) ఏపీ సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక

2 లో..

# భారత్, చైనా మధ్య కీలక ముందడుగు

ఉత్తరాఖండ్‌లోని లిపులేఖ్ పాస్, సిక్కింలోని నాథూ లా పాస్‌ల ద్వారా వాణిజ్యం పునఃప్రారంభం కానుంది. ఈ మార్గాలు టిబెట్‌లోని షిగాట్సే, లాసా, నియింగ్చి వంటి ప్రాంతాలను భారత సరిహద్దు ప్రాంతాలతో కలుపుతాయి.

2020లో కరోనా వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు ఈ మూడు మార్గాలను మూసివేశారు. ఆ తర్వాత ఇరు దేశాల సైనికుల మధ్య సరిహద్దుల్లో ఘర్షణలు, సైనిక ప్రతిష్టంభన నెలకొనడంతో వీటిని తిరిగి తెరవడంలో ఆలస్యం జరిగింది. వ్యాపారులు ఎప్పటినుంచో కోరుతున్నప్పటికీ, పరిస్థితుల కారణంగా ఇన్నాళ్లు మూసే ఉంచారు. ఆసక్తికరమైన విషయమేమిటంటే, మొత్తం ద్వైపాక్షిక వాణిజ్యంలో చైనా ఆధిపత్యం ఉన్నప్పటికీ, ఈ మూడు సరిహద్దు మార్గాల ద్వారా జరిగే వాణిజ్యంలో మాత్రం భారత్‌దే పైచేయిగా ఉంది. ఇక్కడి నుంచి టిబెట్‌కు జరిగే ఎగుమతులు, అక్కడి నుంచి జరిగే దిగుమతుల కంటే ఎక్కువగా ఉండటం విశేషం. సాధారణంగా మే నుంచి నవంబర్ మధ్య ఈ మార్గాల్లో వాణిజ్య కార్యకలాపాలు జరుగుతాయి. తాజాగా తీసుకున్న ఈ నిర్ణయంతో సరిహద్దు ప్రాంతాల్లో మళ్లీ వాణిజ్య సందడి మొదలుకానుంది. ఈ ట్రేడ్ పోస్టులను ఇరువైపులా సరిహద్దు ప్రాంతాల్లోని ప్రజలు వాడుకునేవారు. ఈ మార్గాలు చైనా వైపు షిగాట్సె, లాసా, న్యింగ్చిలను చేరుతాయి. పై మూడింట నాథులా పాస్ అత్యంత రద్దీగా ఉండే మార్గం. వాణిజ్యం, రాకపోకలు అత్యధికంగా ఇక్కడి నుంచే జరుగుతాయి. షిప్కిలా పాస్ ద్వారా వాణిజ్యం పరిమితంగానే ఉంటోంది. లిపులేఖ్ పాస్ ఉత్తరాఖండ్‌లోని పిథోర్‌ఘడ్‌కు అనుసంధానమై ఉంటుంది. ఈ మార్గంలో రహదారి సౌకర్యం అంత అనువుగా ఉండదు.

# మేమెలా మద్దతిస్తాం..

స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు అక్కడ మీడియాతో మాట్లాడు తూ.. దేశం గౌరవించదగ్గ వ్యక్తి సీపీ రాధాకృష్ణన్ అని తెలిపారు. ఆయన దేశానికి, ఉప రాష్ట్రపతి పదవికి వన్నె తెస్తారని ఆకాంక్షించారు. తెలుగువాడు అన్నప్పుడు గెలిచే అవకాశాలు ఉంటేనే అభ్యర్థిని పెట్టాలని ఇండియా కూటమికి చంద్రబాబు సూచిం చారు. గెలిచే అవకాశం లేకపోయినా అభ్యర్థిని పెట్టి ఇండియా కూటమి రాజకీయం చేస్తుందని మండిపడ్డారు. అది కాకుండా ఎన్డీయే కూటమిలో ఉన్నప్పుడు ప్రతిపక్ష (ఇండియా కూటమి) అభ్యర్థికి ఎలా మద్దతిస్తామని ప్రశ్నించారు. ఇదిలా ఉంటే.. ఏపీలో అధికార టీడీపీ-జనసేనతో పాటు ప్రతిపక్ష వైసీపీ కూడా ఎన్డీయే అభ్యర్థికే మద్దతు ప్రకటించాయి. తెలుగు వ్యక్తి కాకుండా ఎన్డీయే అభ్యర్థికి అధికార, ప్రతిపక్ష పార్టీలు మద్దతు తెలపడంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. బీజేపీ అంటే బాబు, జగన్, పవన్ కల్యాణ్.. ఈ ముగ్గురు మోదీ తొత్తులే అని విమర్శించారు. బీజేపీకి ఊడిగం చేసే బానిసలే అని మండిపడ్డారు. టీడీపీ, జనసేన పార్టీలది తెరమీద పొత్తు అని.. వైసీపీది తెర వెనుక అక్రమ పొత్తు అని విమర్శించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలో కూటమి నిలబెట్టిన బీజేపీ అభ్యర్థికి మద్దతు ఇవ్వడానికి వైసీపీకి సిగ్గుండాలని షర్మిల మండిపడ్డారు. అవినీతి కేసులకు భయపడి బీజేపీకి మళ్లీ దాసోహం అన్నారని విమర్శించారు. ఐదేళ్లు దోచుకుతిన్నది దాచుకోవడానికి బీజేపీకి జై కొట్టారని అన్నారు. ఈ దేశ ప్రతిపక్షాలన్నీ కలిసి రాజకీయాలతో సంబంధం లేని ఒక తెలుగు



బిడ్డ, న్యాయ నిపుణుడిని నిలబెడితే, బీజేపీ నిలబెట్టిన వాడికి మద్దతు ఇస్తారా ? ఇది తెలుగు ప్రజలకు చేసిన ద్రోహం కాకపోతే మరేంటని ప్రశ్నించారు.

# ఆ ముగ్గురూ బీజేపీకి ఊడిగం చేసే బానిసలు

విమర్శించారు. వైసీపీ తీరు రాష్ట్రంలో కూటమి పక్షాలతో కుస్తీ.. ఢిల్లీలో మత పిచ్చి బీజేపీతో దోస్తీ అని వ్యాఖ్యానించారు.

ఉపరాష్ట్రపతి ఎన్నికలో కూటమి నిలబెట్టిన బీజేపీ అభ్యర్థికి మద్దతు ఇవ్వడానికి వైసీపీకి సిగ్గుండాలని షర్మిల మండిపడ్డారు. అవినీతి కేసులకు భయపడి బీజేపీకి మళ్లీ దాసోహం అన్నారని విమర్శించారు. ఐదేళ్లు దోచుకుతిన్నది దాచుకోవడానికి బీజేపీకి జై కొట్టారని అన్నారు. ఈ దేశంలో ఓట్ చోరితో రాజ్యాంగం ఖూనీ అయ్యేదికి కనిపించదని అన్నారు. మోదీ ప్రజాస్వామ్యం అపహాస్యం చేస్తుంటే విమర్శించడానికి నోరు పెకలదని.. మణిపూర్, గోద్రా



అల్లర్లలో చేస్తున్న రక్తపాతం మీద మౌనం వహిస్తారని అన్నారు. మోదీ అక్రమాలు బయటపెట్టే ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గురించి మాత్రం ఉవ్వెత్తున లేస్తారని వ్యాఖ్యానించారు. మోదీకి ఆపద వచ్చిందని అండగా నిలబడతారని.. ఈ దేశ ప్రతిపక్షాలన్నీ కలిసి రాజకీయాలతో సంబంధం లేని ఒక తెలుగు బిడ్డ, న్యాయ నిపుణుడిని నిలబెడితే, బీజేపీ నిలబెట్టిన వాడికి మద్దతు ఇస్తారా ? ఇది తెలుగు ప్రజలకు చేసిన ద్రోహం కాకపోతే మరేంటని ప్రశ్నించారు. దీనిపై రాష్ట్ర ప్రజలకు వైసీపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వాన్ని జైలు నుంచి నడిపిస్తారా?



ఉద్యోగాన్ని కోల్పోతున్నాడని, అతను డ్రైవర్ అయినా, క్లర్క్ అయినా, ప్యూన్ అయినా .. జాబ్ పోతోందన్నారు. కానీ సీఎం, మంత్రులు.. జైలులోనే ఉంటూ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని ఆయన అన్నారు. గతంలో కొందరు జైలు నుంచే ఫైళ్లపై సంతకాలు చేసేవారని, జైలు నుంచే ప్రభుత్వ ఆదేశాలు ఇచ్చేవారన్నారు. ఒకవేళ ప్రజానేతకు అటువంటి వ్యక్తిత్వం ఉంటే, అప్పుడు మనం అవినీతిని ఎలా ఎదుర్కొంటామని ప్రధాని ప్రశ్నించారు. అవినీతికి వ్యతిరేకంగా ఎన్డీఏ ప్రభుత్వం చట్టాన్ని తయారు చేసిందన్నారు. ఆ చట్ట పరిధిలోకి ప్రధానమంత్రి కూడా వస్తారని మోదీ అన్నారు. ఒకవేళ ఆ చట్టం ఆమోదం పొందితే, అప్పుడు జైలులో ఉన్న ప్రధాని అయినా, సీఎం అయినా.. 31వ రోజు తన పదవిని కోల్పోవాల్సి వస్తుందన్నారు.

# మంత్రి లోకేష్ కీలక ప్రకటన

సూచనలు చేశారు. ఏపీ చరిత్రలో తొలిసారిగా 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించి, విజయవంతంగా నిర్వహించామని వ్యాఖ్యానించారు మంత్రి నారాలోకేష్. అనవసరమైన శిక్షణా కార్యక్రమాలతో ఉపాధ్యాయుల విలువైన సమయాన్ని వృథా చేయొద్దని సూచించారు. సంస్కరణల అంతిమ లక్ష్యం అభ్యసన ఫలితాలేనని తెలిపారు. అసర్ నివేదిక ప్రకారం ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) ప్రోగ్రామ్ అమల్లో జాతీయస్థాయిలో ఏపీ 14వ స్థానంలో ఉందని ఉద్ఘాటించారు. ఈ పరిస్థితిలో మార్పు రావాలని... మెరుగైన ర్యాంక్ సాధించేందుకు నిర్మాణాత్మకమైన చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు మంత్రి నారాలోకేష్. దేశంలోనే తొలిసారిగా ప్రతి బిడ్డకు గ్యారెంటీడ్ ఎఫ్ఎల్ఎన్ ఒక హక్కుగా ఇవ్వబోతున్నామని స్పష్టం చేశారు. ఉపాధ్యాయుల సహకారంతో మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రతి బిడ్డకి గ్యారెంటీడ్ ఎఫ్ఎల్ఎన్ అందించడమే లక్ష్యంగా పనిచేద్దామని సూచించారు. తల్లికి వందనం చివరి దశ నిధులను విడుదల చేశామని ప్రకటించారు. తల్లికి వందనం కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేశామని గుర్తుచేశారు. చివరి విడతగా పెండింగ్ దరఖాస్తులను ఆమోదిస్తూ రూ. 325కోట్లు విడుదల చేశామని వెల్లడించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 2024-2025 ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏపీలో కొత్తగా మంజూరైన జవహర్ నవోదయ విద్యాలయాలు, కేంద్రీయ విద్యాలయాలకు దాతల సహకారంతో భూసేకరణకు చర్యలు తీసుకోవాలని మంత్రి నారా లోకేష్ మార్గనిర్దేశం చేశారు.

**- నైపుణ్యాభివృద్ధి శాఖపై మంత్రి నారా లోకేష్ సమీక్ష..**

అలాగే..నైపుణ్యాభివృద్ధి శాఖపై మంత్రి నారా లోకేష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోర్టల్ డెమోను మంత్రి లోకేష్ పరిశీలించారు. దేశానికే రోల్ మోడల్‌గా నైపుణ్యం పోర్టల్‌ను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఏడాదికి 50వేల మంది యువతకు నైపుణ్య శిక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు. పీఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్‌తో నైపుణ్యం పోర్టల్ అనుసంధానం చేస్తున్నామని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు.

# వీధికుక్కలను స్టెరిలైజ్ చేసి.. రిలీజ్ చేయండి : సుప్రీంకోర్టు




ప్రవర్తన ఉన్న కుక్కలను, రేబిస్ వ్యాధితో ఉన్న కుక్కలను పబ్లిక్ స్థలాల్లో వదలవద్దు అని కోర్టు తెలిపింది. అలాంటి కుక్కలను డాగ్ షెల్టర్లలోనే ఉంచాలని కోర్టు ఆదేశించింది. ఆగస్టు 11వ తేదీన ఇచ్చిన తీర్పులో.. వీధికుక్కలను షెల్టర్ హౌజ్‌లకు తరలించాలని కోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. జస్టిస్ విక్రమ్ నాథ్, సందీప్ మెహతా, ఎన్వీ అంజారియాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం తీర్పును ఇచ్చింది. డీవార్మింగ్, వ్యాక్సినేషన్ తర్వాత వీధి కుక్కలను షెల్టర్ల నుంచి రిలీజ్ చేయాలని ధర్మాసనం తెలిపింది. అయితే బహిరంగ ప్రదేశాల్లో వీధి కుక్కలకు ఆహారాన్ని అందించడం నిషేధించాలని కోర్టు తన తీర్పులో పేర్కొన్నది. వీధి కుక్కలకు ఆహారం అందించేందుకు నిర్దేశిత ప్రదేశాలను ఏర్పాటు చేయాలని కోర్టు తెలిపింది.

# సహస్ర హత్య కేసు చేధనలో కీలకంగా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్

రకంగా ఉందో అర్థమవుతుంది. ముందుగా సీన్ ఆఫ్ అఫెన్స్‌లోకి వెళ్దాం. బాలిక బెడ్‌పై పడి ఉంది. సున్నితమైన మెడ దగ్గర 18.. కడుపు భాగంలో 7 కత్తిపోట్లు ఉన్నాయి. ఎంత కిరాతకంగా.. ఎంత కసిగా చంపాడో ఈ గాయాలను చూస్తే అర్థమవుతుంది. బిడ్డ ఎంత నరకయాతన అనుభవించి చనిపోయిందో.. అది తల్చుకుని కన్నవాళ్లే కాదూ అక్కడున్న వాళ్లంతా చలించిపోయారు. పోస్టుమార్టం నివేదిక ప్రకారం ఈనెల 18న ఉదయం 9.30 - 10.30 గంటల మధ్య సహస్ర హత్య జరిగినట్టు సమాచారం. ఆ సమయంలోనే బాలిక కేకలు వినిపించినట్టు పక్క భవనంలో నివసించే వాళ్లు పోలీసులకు సమాచారమిచ్చారు. డాగ్‌స్క్వాడ్, క్లూస్ టీమ్ సభ్యులు ఆధారాలు సేకరించారు. జాగిలాలు స్పాట్ నుంచి నేరుగా బయటకు వెళ్లిపోయాయి. దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరాల ఫుటేజ్‌లు సేకరించి వేర్వేరు కోణాల్లో సమాచారం సేకరించారు. అనుమానితుల్ని అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. కానీ బలమైన ఆధారాలు ఎక్కడా పోలీసులకు దొరకలేదు.

- ఆ రోజు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ వర్క్ ఫ్రమ్ హెూం

నాలుగు రోజులైనా మర్డర్ మిస్టరీ వీడకపోవడంతో పోలీసులు ఛేదిస్తారా చేతులెత్తేస్తారా అన్న అనుమానాలు బలంగా వినిపించాయి. ఈ క్రమంలో ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఇచ్చిన హింట్ కీలకంగా మారింది. సహస్ర హత్య జరిగిన రోజు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి వర్క్ ఫ్రమ్ హెూం చేశాడు. ఇంట్లో ఉంటూనే బయట ఏం జరుగుతుందో యథాలాపంగా గమనించాడు. అప్పుడు కంటపడ్డాడో బాలుడు. దాక్కుంటూ వెళ్తూనే.. సజ్జపైన లెటర్ పెట్టాడు. అదే విషయాన్ని పోలీసులకు పూసగుచ్చినట్టు వివరించాడు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. ఈ మాత్రం క్లూతో పక్క బిల్డింగ్‌లో కుర్రాడ్ని అదుపులోకి తీసుకున్నారు. ఏం చేశావ్.. ఎందుకిలా చేశావ్ అని ప్రశ్నించారు. ముందుగా బుకాయించిన బాలుడు.. ఆ తర్వాత క్రైమ్ సీన్ మొత్తం రివీల్ చేశాడు.

చూడ్డానికి కుర్రాడే.. టెన్త్ క్లాస్ చదువుతున్న వాడే.. బట్.. అతని ఆలోచన విధానం చూస్తే మైండ్ బ్లాంక్ అవుతోంది.. పట్టుమని పదిహేనేళ్లు కూడా లేవు ఇన్ని క్రిమినల్ ఆలోచనలా..? అన్న విస్మయం కలుగుతుంది. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఇచ్చిన సమాచారంతో బాలుడ్ని



అదుపులోకి తీసుకుని విచారించారు పోలీసులు. ముందుగా లెటర్ గురించి ఆరాతీశారు. ఆపై దబాయించి ప్రశ్నిస్తే.. నమ్మలేని నిజాలు బయటపడ్డాయ్. బాలుడి క్రిమినల్ బ్రెయిన్ చూసి పోలీసులు అవాక్కయ్యారు. ఎందుకంటే,.. ముందే పేపర్‌పై స్క్రిప్ట్ రాసుకుని ఇంట్లోకి చొరబడ్డాడు. నిందితుడి ఇంట్లో హత్యకు ఉపయోగించిన కత్తి, రక్తంతో తడిచిన దుస్తులు, ముందే రాసుకున్న లెటర్‌ను స్వాధీనం చేసుకున్నారు పోలీసులు

# ఈ నెల 25 నుంచి కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



కొన్ని ఎంపిక చేసిన జిల్లాల్లో ప్రారంభించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ జాబితాలో ఉత్తరాంధ్రకు చెందిన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే ఉభయ గోదావరి జిల్లాలతో పాటు ఎన్టీఆర్, కృష్ణా, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో కూడా స్మార్ట్ కార్డుల పంపిణీని చేపట్టనున్నట్లు మంత్రి వివరించారు. రాబోయే రోజుల్లో మిగిలిన జిల్లాల్లో కూడా ఈ కార్యక్రమాన్ని విస్తరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కొత్త స్మార్ట్ కార్డుల ద్వారా లబ్ధిదారులకు మరింత మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు.

# ఆ మూడు మండలాలను తిరుపతి జిల్లాలో కలపండి

మన గళం, తిరుమల : నగరి నియోజకవర్గంలోని నగరి, విజయపురం, నింద్ర మండలాలను తిరుపతి జిల్లాలో విలీనం చేయాలని ఆ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. భానుప్రకాశ్ ఇవాళ మధ్యాహ్నం అమరావతి సచివాలయంలో సీఎం చంద్రబాబును కలిశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మరమగ్గ కార్మికులకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేసినందుకు నియోజకవర్గ ప్రజల తరఫున ముఖ్యమంత్రికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సీఎంకు వివరించారు. ముఖ్యంగా, కోసలనగరం పారిశ్రామిక కేంద్రాన్ని అభివృద్ధి చేయడం ద్వారా స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. అదేవిధంగా, గాలేరు-నగరి ప్రాజెక్టులో అంతర్భాగమైన పుత్తూరు వద్ద ఉన్న వేణుగోపాల సాగర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించాలని ఎమ్మెల్యే విన్నవించారు. వీటితో పాటు, ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరుకు సంబంధించిన పలు వినతులను కూడా ఆయన ముఖ్యమంత్రికి అందజేశారు.

## గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు



మనగళం, కర్నూలు నగరంలో వచ్చే నెల 4న నిర్వహించనున్న గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన మున్సిపల్‌తో పాటు వివిధ శాఖల అధికారులతో కలిసి వినాయక ఘాట్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మునుపటి కంటే మెరుగ్గా ఏర్పాట్లు చేయాలని, ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇతర శాఖల అధికారులతో మున్సిపల్ సిబ్బంది సమన్వయం చేసుకుని, త్వరగా పనులు ప్రారంభించాలని సూచించారు. కెసి కెనాల్‌కు మరమ్మత్తు పనులు, ఘాట్‌కు పెయింటింగ్, వేదిక, సౌండ్ సిస్టం, క్రేన్లు, గజ ఈతగాళ్లు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. పారిశుధ్యం, రహదారులపై ఆక్రమణల తొలగింపు పనులు చేపట్టాలని పేర్కొన్నారు. గణేష్ ఉత్సవ కమిటీ సలహా, సూచనలు పరిగణనలోకి తీసుకోవాలని, గతంలో జరిగిన చిన్నపాటి పొరపాట్లు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎమ్మార్వో రవికూమార్, డిఎస్పీ బాబు రాజేంద్ర ప్రసాద్, ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈ గంగాధర్, ఏఈ భాను ప్రకాష్, ఖాసిం, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సిఐలు శేషయ్య, హేమంత్ కుమార్ రెడ్డి, నాగరాజ రావు, పార్థసారథి, ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్, శంకరయ్య, ఆర్ %ఒ% బి డిఈ ఫణిరాం, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు వేణుగోపాల్ గోరంట్ల రమణ, రంగస్వామి గిరిరాజ్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.


## కూటమి ప్రభుత్వం ఏడాదిలో 4 లక్షల 30 వేల పెన్షన్లు రద్దు చేశారు



మనగళం, కర్నూలు వికలాంగుల సర్టిఫికెట్లలో పర్సెంటేజ్ తగ్గించాలని వైద్యులకు ప్రభుత్వం టార్గెట్ ఇస్తుందని, వికలాంగులు పింఛన్ల రద్దుకు వ్యతిరేకంగా రోడ్డెక్కారు , వికలాంగ సర్టిఫికెట్లు పొందిన వారిని దొంగలుగా చిత్రీకరిస్తున్నారని అన్నారు. యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు,ఏ పంటకు మద్దతు ధర లేక రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. డీఎస్సీ మెరిట్ లిస్ట్ ఎందుకు ఇవ్వడం లేదు. రహస్యంగా ఎంపికైన వారికి సమాచారం ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. విద్యాశాఖను మంత్రి చూడకుండా రెడ్ బుక్ చూస్తున్నారు, కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర అయినా ఉద్యోగుల పీఆర్ సి ను నియమించలేదని మండిపడ్డారు. పి4 స్పాన్సర్ల కోసం ఉద్యోగులపై ఒత్తిడి చేస్తున్నారు, కూటమి మంత్రులు పి4 కింద ఎంతమందిని దత్తత తీసుకున్నారని ప్రశ్నించారు. కూటమి ఎమ్మెల్యేలు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు, ఎమ్మెల్యేలకు చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారని చెబుతున్నారు. అయినా ఎమ్మెల్యేలు రెచ్చిపోతున్నారని, ఎమ్మెల్యేల అరాచకాలను నియంత్రించడంలో చంద్రబాబు విఫలమయ్యారన్నారు. నందమూరి హరికృష్ణ భార్యను ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ వ్యాఖ్యలు దుర్మార్గమన్నారు. నందమూరి హరికృష్ణ భార్యను దూషిస్తే ఎన్టీఆర్ ను దూషించినట్టేనాని, ఎమ్మెల్యే ని ఉపేక్షించడం కరెక్ట్ కాదు, సస్పెండ్ చేయాలన్నారు. వికలాంగుల పక్షణ నిలబడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గా పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో నగర కార్పొరేటర్లు జిల్లా అనుబంధ సంస్థ అధ్యక్షులు వైఎస్ఆర్ సీపీ నాయకులు మరియు ఎస్వీ యూత్ పాల్గొన్నారు

## వివిధ శాఖల అభివృద్ధికి సంబంధించిన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ లక్ష్యాలను సాధించాలి

మనగళం, కర్నూలు : వివిధ శాఖల అభివృద్ధికి సంబంధించిన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో 2025-26 ఆర్థిక సంవత్సరం కు సంబంధించి వివిధ శాఖల కు నిర్దేశించిన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ ల పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో ఆ యా శాఖల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల ఆధారంగానే కలెక్టర్ల కాన్ఫరెన్స్, జిల్లా స్థాయి సమీక్ష, మండల స్థాయి సమీక్షలు ఉంటాయన్నారు. ఆయా శాఖల హెడ్ ఆఫీస్ నుండి కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ను జిల్లా లక్ష్యాలను కేటాయించారన్నారు. ఈ లక్ష్యాలను మండలాలకు కూడా విభజించి వాటిని సాధించే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. అదే విధంగా 2023- 24, 2024-25 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి సాధించిన లక్ష్యాల వివరాలను కూడా పొందుపరచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ, హార్టికల్చర్, ఏపీ ఎంఐపీ, హార్టికల్చర్ కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ లక్ష్యాలపై కలెక్టర్ సమీక్షించారు. అన్ని శాఖలు మండలాల వారీగా లక్ష్యాలు కేటాయించి, నివేదికను అందచేసి ఆమోదం పొందాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ



– జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

సి.వెంకట నారాయణమ్మ, సిపిఓ హిమా ప్రభాకర్ రాజు, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, హౌసింగ్ పీడీ చిరంజీవి, డ్వామా పిడి వెంకటరమణయ్య, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఉద్యాన శాఖ అధికారి రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుళ్ళుగా ఎంపికైన అభ్యర్ధులు ఆగస్టు 25, 26 తేదిలలో ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావా

మనగళం, కర్నూలు జిల్లా ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ పోలీసు పెరేడ్ గ్రౌండ్లో కానిస్టేబుళ్ళ ఉద్యోగాల ఎంపిక ప్రక్రియకు హాజరై, సివిల్, ఎపిఎస్పీ ఉద్యోగాలకు ఎంపికైన పురుష, స్త్రీ అభ్యర్ధులు ఆగష్టు 25, 26 తేదిలలో కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయం లో ఉదయం 10 గంటలకు హాజరుకావాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు.

అభ్యర్ధులు సెలక్షన్ ప్రక్రియలో అప్పుడు అప్లికేషన్ తో జతపర్చిన అన్ని ధృవ పత్రాల ఒరిజినల్ సర్టిఫికేట్స్, గెజిటెడ్ అధికారితో అటెస్టేషన్ చేయించిన 3 సెట్ల జిరాక్స్ కాపీలను, 4 పాస్పోర్టు సైజ్ కలర్ ఫోటోలను తీసుకుని రావాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.

– కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



## పారిశ్రామిక రంగంలో గణనీయమైన ప్రగతి సాధించిన జిల్లా

మనగళం, కర్నూలు జిల్లా పారిశ్రామికంగా గణనీయమైన ప్రగతి సాధిస్తోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో బిజినెస్ రిఫార్మ్స్ యాక్షన్ ప్లాన్ -2024 కు సంబంధించి పరిశ్రమల యాజమాన్యాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటోందన్నారు. ఇందులో భాగంగా కర్నూలు జిల్లా ఓర్వకల్లు హబ్ లో 5 వేల ఎకరాల్లో జైరాజ్ ఇస్పాత్, రిలయన్స్, అగస్త్యా, డ్రోన్స్ హబ్ తదితర కంపెనీలను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. ఈ పరిశ్రమల ద్వారా వేల మందికి ఉపాధి కలుగుతుందన్నారు. పారిశ్రామిక హబ్ కు నీటి సరఫరా పనులు కూడా 80 శాతం పూర్తయ్యాయని, రోడ్లు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. జిల్లా మంత్రి టి.జి.భరత్ పరిశ్రమల శాఖకు మంత్రిగా ఉన్నందున, వారి కృషి వల్ల కూడా జిల్లాలో పారిశ్రామికాభివృద్ధి సాధ్యమవుతోందని కలెక్టర్ తెలిపారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా పరిశ్రమల స్థాపనకు వేగంగా అనుమతులు మంజూరు చేస్తున్నామన్నారు. రెవెన్యూ, ఎలక్ట్రికల్, బాయిలర్స్, పొల్యూషన్ కంట్రోల్, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, లేబర్, అగ్నిమాపక శాఖ తదితర 18 శాఖలకు సంబంధించి గడువు లోపు



– జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా.

అనుమతులు మంజూరుచేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా అనేక చర్యలు చేపట్టిందని కలెక్టర్ తెలిపారు. బిజినెస్ రీఫార్మ్ యాక్షన్ ప్లాన్ 2024 కు సంబంధించి 435 రికమండేషన్స్ తో కేంద్ర ప్రభుత్వ సంస్థ డిపార్ట్మెంట్ ఫర్ ప్రమోషన్ ఇండస్ట్రీ మరియు ఇంటర్నల్ ట్రేడ్( డిపి ఐఐటి) వారి ద్వారా ఫీడ్బ్యాక్ సర్వే నిర్వహిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వ సేవలను పొందుతున్న పారిశ్రామిక సంస్థలు ఫోన్, ఐ వి ఆర్ ఎస్, వాట్సప్ తదితర పద్ధతుల ద్వారా అడిగే ప్రశ్నలకు తమ ఫీడ్ బ్యాక్ ను ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కోరారు.

సమావేశంలో జిఎం ఇండస్ట్రీస్ జవహర్ బాబు, డిప్యూటీ డైరెక్టర్ హరినాథ్ రెడ్డి (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, విజయవాడ) ఆధ్వర్యంలో ప్రసంజిత్ దేబ్ కన్సల్టెంట్ పరిశ్రమలు నెలకొల్పడానికి సింగిల్ డెస్క్ పోర్టల్ ను ఏ విధంగా వినియోగించుకోవాలి, ఈజ్ ఎఫ్ డూయింగ్ బిజినెస్ ఫీడ్బ్యాక్ ను ఏ విధంగా ఇవ్వాలి అన్న విషయాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పారిశ్రామికవేత్తలకు వివరించారు. సమావేశంలో ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, డిడి గ్రౌండ్ వాటర్ శ్రీనివాసులు,ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి, జైరాజ్ ఇస్పాత్, జియో మైసూర్, రిలయన్స్, అగస్త్యా తదితర పారిశ్రామిక సంస్థల ప్రతినిధులు, పొల్యూషన్ కంట్రోల్, అగ్నిమాపక, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు హాజరయ్యారు.

## వికలాంగుల పెన్షన్ పునరుద్ధరణకై ఈనెల 25వ తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాను జయప్రదం చేయండి

మనగళం, కర్నూలు నగరంలోని వివిధ ప్రాంతాలలో నివసించే (ఫిజికల్ హ్యాండ్ క్రాఫ్డ్) వికలాంగుల అర్హులైన వారి పెన్షన్ను సదరం క్యాంప్ సర్టిఫికెట్ల పేరుతో పెన్షన్లను తొలగించడం న్యాయమేనా అని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు డి పార్వతయ్య,సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎం డి షరీఫ్ లు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఫైవ్ ఇయర్స్ గత ప్రభుత్వం వైసిపి నుండి నేటి కూటమి ప్రభుత్వం దాదాపు 16 నెలల పాటు వికలాంగులు దివ్యాంగుల పెన్షన్లను ఏ రకంగా కోత పెడతారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రభుత్వానికి ఇవ్వడానికి చేతకాక పెన్షన్లను రద్దు చేశారని వారు ఆరోపించారు వారందరూ కూడా అర్హులైన వారు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఏ రకంగా యే కారణంగా లేకుండా తొలగించడం చాలా బాధాకరమని వారు ధ్వజమెత్తారు దివ్యాంగుల వికలాంగుల పెన్షన్లను రద్దు చేసిన ప్రభుత్వాన్ని ఏమనాలా అని వారు ప్రశ్నించారు తక్షణమే పాత పద్ధతిని కొనసాగిస్తూ అర్హులందరికీ కూడా పెన్షన్లను అందించాలని లేని పక్షంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా వికాలాంగులతో పాటు ఇతర ప్రజానీకాన్ని సమీకరించి పెద్ద ఎత్తున



కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు నగరంలో పెన్షన్ కోల్పోయిన వికాలాంగులందరూ కూడా ఐక్యమై ఈనెల 25వ తేదీన సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జావిద్ భాష శుక్లాజీ రావు జగదీష్ ఛాయ భాయి , నర్సు బాయి, రాములమ్మ,నాగమద్దమ్మ, మింజు భాష, అఫ్రోజ్ భాష తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పత్రిలో చేరిన ముకేశ్ అంబానీ తల్లి.. ఆందోళనలో ఫ్యామిలీ

మనగళం, : ప్రముఖ పారిశ్రామికవేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముకేశ్ అంబానీ తల్లి కోకిలాబెన్ అంబానీ ఆస్పత్రిలో చేరారు. శుక్రవారం ఉదయం కోకిలాబెన్ అంబానీ అస్వస్థతకు



గురికావడంతో ముంబైలోని హెచ్ఎన్ రిలయన్స్ ఆస్పత్రికి తరలించారు. ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా ఆస్పత్రికి తీసుకెళ్లినట్లు జాతీయ మీడియా పేర్కొంది. అంబానీ కుటుంబ సభ్యులు హుటాహుటిన దక్షిణ ముంబైలోని రిలయన్స్ ఆస్పత్రికి వెళ్తున్న వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. అందులో అనిల్ అంబానీ, ఆయన భార్య ఓ కారులో వెళ్తుండగా.. ముకేశ్ అంబానీ ఫ్యామిలీ ఫుల్ సెక్యూరిటీతో ఆస్పత్రికి చేరుకుంది. ప్రస్తుతం కోకిలాబెన్ ఆరోగ్య పరిస్థితి గురించి ఎలాంటి సమాచారం లేదు. అయితే, ప్రస్తుతం ఆమె వయసు 91 ఏండ్లు. వయో సంబంధిత సమస్యలతో ఆస్పత్రికి తీసుకెళ్లినట్లు సమాచారం. దీనిపై అంబానీ కుటుంబం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా రాలేదు. ఆస్పత్రి వర్గాలు కూడా కోకిలాబెన్ ఆరోగ్యం గురించి ఇంకా స్పందించలేదు.

# అక్షయను అభినందించిన టీజీ




మనగళం, కర్నూలు ఈనెల 9 ,10వ తేదీల్లో బీహార్ రాష్ట్రంలో జరిగిన ఏషియా అండర్ 20 రగ్బీ ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొని పథకం సాధించిన రాష్ట్రానికి చెందిన క్రీడాకారిని అక్షయ రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అభినందించారు. నగరంలోని తన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఏషియన్ రగ్బీ ఛాంపియన్షిప్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారిని అక్షయను శాలువా కప్పి సన్మానించిన రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ఆమెకు నగదు ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంస్య పథకం సాధించడం ద్వారా అక్షయ ఆంధ్ర రాష్ట్ర పేరు, ప్రతిష్టలను పెంచిందని చెప్పారు. ముఖ్యంగా రగ్బీ క్రీడా మన దేశంతో పాటు రాష్ట్రంలో ఇటీవలే ప్రారంభమైందని, ఇలాంటి క్రీడల్లో పోటీ తక్కువగా ఉన్న నేపథ్యంలో క్రీడాకారులు వాటిలో పాల్గొని ప్రతిభ కనబడటం ద్వారా మంచి గుర్తింపు పొందవచ్చు అని తెలిపారు. దీనికి తోడు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కూడా పొందవచ్చు అని వివరించారు. క్రీడాకారిని అక్షయ మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ఆకాంక్షించారు. అనంతరం సన్మాన గ్రహీత అక్షయ మాట్లాడుతూ తన ప్రతిభను గుర్తించి తనను అభినందించిన రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఆయన ఆశీస్సులతో మరిన్ని విజయాలు సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రగ్బీ క్రీడా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా అధ్యక్షుడు గుడిపల్లి సురేంద్ర , వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం నాయకుడు చిన్న సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కోడుమూరు మండల పరిధిలోని అనుగొండ లద్దగిరి గోరంట్ల సచివాలయాలను తనిఖీ చేసిన ఎంపీడీవో



మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు మండల పరిధిలోని అనుగొండ గ్రామపంచాయతీని కోడుమూరు ఎంపీడీవో ఏసీ రాముడు ఉదయం 9 గంటల సమయంలో సందర్శించి ఇంటింటి నుండి చెత్త సేకరణ కార్యక్రమాల మీద పారిశుద్ధ నిర్వహణ కార్యక్రమాల మీద ప్రజలకు అవగాహన కల్పిస్తూ పంచాయతీ సిబ్బందికి కూడా సూచనలు అందించారు వీరితో పాటు డిప్యూటీ ఎంపీడీవో కిషోర్ కుమార్ కూడా పాల్గొన్నారు అలాగే 10:30 గంటల తర్వాత లద్దగిరి సచివాలయం ఒకటి రెండు లో సచివాలయం సిబ్బంది అందరితో కూడా సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి అన్ని సర్వేలలో పెండింగ్ ఉన్నటువంటి ఫిగర్స్ ను వెంటనే పూర్తి చేయవలసిందిగా ఆదేశిస్తూ ప్రజలందరూ కూడా సచివాలయం సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు తీర్చడానికి ప్రయత్నం చేయాల్సిందిగా ఆదేశించడమైనది అదేవిధంగా గోరంట్ల సచివాలయం ఒకటి రెండు లో కూడా సందర్శించి సచివాల సిబ్బంది అందరితో కూడా సమీక్ష చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో సచివాలయ అధికారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా లాభాల బాటలో

మనగళం, దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా నాలుగో రోజు కూడా లాభాల బాటలో పయనించాయి. జీఎస్టీలో ప్రతిపాదించిన కీలక సంస్కరణలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను బలపరచడంతో గురువారం సూచీలు స్వల్ప లాభాలతో ముగిశాయి.ట్రేడింగ్ సెషన్ ఆద్యంతం పరిమిత శ్రేణిలో కదలాడినప్పటికీ, చివరికి లాభాలను నిలబెట్టుకున్నాయి.ట్రేడింగ్ ముగిసే సమయానికి, బీఎస్ఈ సెన్సెక్స్ 142.97 పాయింట్ల లాభంతో 82,000.71 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 33.20 పాయింట్లు పెరిగి 25,083.75 వద్ద ముగిసింది. అయితే, ఆటో, ఎఫ్ఎంసీజీ వంటి రంగాలలో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో మార్కెట్లపై కొంత ఒత్తిడి కనిపించింది.ప్రస్తుతం ఉన్న నాలుగు శ్లాబుల జీఎస్టీ విధానాన్ని రద్దు చేసి, దాని స్థానంలో 5%, 18% చొప్పున రెండు శ్లాబుల విధానాన్ని తీసుకురావాలన్న ప్రతిపాదనకు మంత్రుల బృందం ఆమోదం తెలపడం మార్కెట్లకు సానుకూల శక్తినిచ్చింది. “స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాని మోదీ ప్రకటించిన నూతన తరం జీఎస్టీ సంస్కరణల అమలులో ఇది ఒక కీలకమైన తొలి అడుగు” అని మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ సిద్ధార్థ ఖేమ్కా విశ్లేషించారు. దీనికి తోడు, ఆగస్టులో తయారీ, సేవా రంగాలు బలమైన వృద్ధిని కనబరచడం కూడా మార్కెట్‌కు స్థిరత్వాన్ని ఇచ్చిందని ఆయన తెలిపారు.సెన్సెక్స్ షేర్లలో బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసీఐసీఐ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, ఎల్%ఉ%టీ, సన్ ఫార్మా, టైటాన్ ప్రధానంగా లాభపడగా, పవర్‌గ్రిడ్, హిందుస్థాన్ యూనిలీవర్, ఎన్టీపీసీ, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటార్స్ నష్టపోయాయి. రంగాల వారీగా చూస్తే, నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్, బ్యాంకింగ్ సూచీలు లాభాల్లో ముగియగా, ఆటో, ఎఫ్ఎంసీజీ సూచీలు నష్టాల్లో ముగిశాయి. డాలర్‌తో రూపాయి మారకం విలువ 87.22 వద్ద బలహీనంగా ట్రేడ్ అయింది.

# స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి

**– గ్రామాల్లో ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమాలు సక్రమంగా జరగాలి**
**– ఉపాధి హామీ పథకంలో భాగంగా పనుల కల్పనపై దృష్టి పెట్టాలి**
**– జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా**

మనగళం, కర్నూలు ఈనెల 23వ తేది శనివారం జిల్లా అంతటా స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర, ఉపాధి హామీ తదితర అంశాలపై డివిజన్, మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని మాన్సూన్ హైజీన్ అనే థీమ్ తో నిర్వహించడం జరుగుతోందన్నారు.. ఇందులో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే డ్రైనేజీల శుభ్రం, నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో నీటి తొలగింపు వంటి కార్యక్రమాలు చేపట్టాలని, దోమలు వృద్ధి చెందకుండా నిర్మూలన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పారిశుధ్యం అంశంలో ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారని, ప్రజల నుండి సానుకూల స్పందన వచ్చే విధంగా ఇంటింటి నుండి చెత్త సేకరణ జరగాలని కలెక్టర్ ఆదేశించారు. శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా అంతటా ర్యాలీలు, అవగాహన సదస్సులు, సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. స్వచ్ఛాంధ్ర,స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మెరుగైన సేవలు అందిస్తున్న వారికి తగిన గుర్తింపును ఇచ్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వచ్చే అక్టోబరు 2వతేదీ గాంధీ జయంతినాడు అవార్డులను ప్రదానం చేయడం జరుగుతుందని తెలిపారు. స్వచ్ఛ మున్సిపాలిటీ,స్వచ్ఛ గ్రామం,స్వచ్ఛ పాఠశాల,స్వచ్ఛ అంగన్వాడీ కేంద్రం, స్వచ్ఛ ప్రభుత్వ కార్యాలయం, ప్రభుత్వాసుపత్రి సహా ఉత్తమ ఎన్జిఓలు,గ్రీన్ అంబాసిడర్లు తదితర కేటగిరీల్లో ఉత్తమంగా సేవలందించిన వారిని ఎంపిక చేసి జిల్లా,రాష్ట్ర స్థాయిల్లో అవార్డులు అందించడం జరుగుతుందన్నారు. అందువల్ల స్వచ్ఛాంధ్ర,స్వర్ణాంధ్ర లో ముమ్మరంగా పాల్గొని మంచి సేవలందించి అవార్డులు పొందాలని కలెక్టర్ సూచించారు.

హొళగుంద మండలంలోని మద్ది లింగడహళ్లి గ్రామంలో చెత్త సేకరణ సక్రమంగా జరగడం లేదని ఫిర్యాదులు చేశారని, ఆ గ్రామంలో పారిశుధ్యానికి సంబంధించి తగిన చర్యలు తీసుకున్నారా అని కలెక్టర్ ఎంపిడిఓ ను ప్రశ్నించారు. గ్రామానికి వెళ్ళి పరిశీలించి తగిన చర్యలు తీసుకున్నామని ఎంపీడీవో కలెక్టర్ కు వివరించారు. అదే విధంగా దేవనకొండ మండలం కరివేముల, పాలకుర్తి, ఆదోని మండలం కడితోట, ఆస్పరి మండలం ఆస్పరి, కైరుప్పల, కౌతాళం మండలం నదిచాగి, పత్తికొండ మండలం పుచ్చకాయలమాడ, వెల్దుర్తి మండలం అల్లుగుండు, కోసిగి మండలం వండగల్ గ్రామాల్లో చెత్త సేకరణ జరగడం లేదని ప్రజలు ఫిర్యాదులు చేశారని, ఈ గ్రామాల్లో ప్రతి రోజు చెత్త సేకరణ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత మండల ఎంపిడిఓ లను ఆదేశించారు.


ఉపాధి హామీ పనులకు సంబంధించి కూలీలకు పనులు కల్పించడంలో ఇప్పటివరకు నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించడం జరిగిందన్నారు. ప్రస్తుతం వర్షాలు రావడం వల్ల అంతగా పనులు జరగలేదని, వర్షాలు తగిన తర్వాత పనుల కల్పనపై దృష్టి పెట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

కుటుంబానికి సగటున ఉపాధి కల్పనలో, 100 రోజుల పని దినాలు కల్పనలో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా 70,80,90 రోజుల పనిదినాలు పూర్తి చేసిన కుటుంబాలపై ప్రత్యేక దృష్టి సారించి 100 రోజులు పని దినాలు కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సగటు వేతన రేటు కల్పించడంలో కూడా ప్రగతి సాధించాలని, ఆదోని, కోసిగి, కౌతాళం, ఓర్వకల్లు, పెద్ద కడుబూరు, గూడూరు, చిప్పగిరి, దేవనకొండ, నందవరం, ఆస్పరి మండలాలు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సంబంధిత మండలాల ఎంపిడిఓ లను ఆదేశించారు.

ఫారం పాండ్స్ కు సంబంధించి 8 వేల 500 కి గాను 3 వేల 497 ఫారం ఫండ్ లు పూర్తి చేయడం జరిగిందని, పెండింగ్ లో ఉన్న వాటిని త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మద్దికెర, కౌతాళం లాంటి మండలాలు పనులు బాగా చేసి 62 శాతంలో ఉన్నారని, గోనెగండ్ల, వెల్దుర్తి, సి. బెలగల్, దేవనకొండ, గూడూరు లాంటి మండలాలు 35 శాతం కంటే తక్కువ పనులు చేశారన్నారు. సంబంధిత మండలాలు ఫారం పాండ్ ల నిర్మాణంపై దృష్టి పెట్టి పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జల్ సంచయ్ జన్ బాగిదరి పథకం లో భాగంగా 2023- 24, 2024- 25, 2025- 26 ఆర్థిక సంవత్సరాల్లో చేపట్టిన డీసిల్టింగ్, నీటి సంరక్షణ, సోక్ పిట్స్, ఫారం పాండ్స్ తదితర జల సంరక్షణ పనులకు సంబంధించి జరుగుతున్న పనులను, పూర్తైన పనుల ఫోటో లను ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదోని, ఆలూరు, పత్తికొండ, ఎమ్మిగనూరు ఎపిడి లను ఆదేశించారు. అదే విధంగా తుగ్గలి, పత్తికొండ, ఆస్పరి, వెల్దుర్తి, మద్దికెర, ఆదోని, దేవనకొండ, హాలహర్వి, చిప్పగిరి, ఓర్వకల్లు, హొళగుంద మండలాల్లో కూడా ఫోటో లను అప్లోడ్ చేయడంలో వెనుకబడి ఉన్నారని, పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత మండలాల ఎంపిడిఓ లను ఆదేశించారు.. హార్టికల్చర్ ప్లాంటేషన్ కి సంబంధించి 4 వేల 248 ఎకరాలకు శాంక్షన్ లు ఇచ్చామని, 3 వేల ఎకరాలలో ప్లాంటేషన్ పూర్తి చేశారన్నారు. పెండింగ్ లో ఉన్న ప్లాంటేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు. స్వామిత్వ కార్యక్రమంలో భాగంగా పెండింగ్ లో ఉన్న గ్రౌండ్ ట్రూతింగ్ పనులను వారం రోజుల్లోపు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, డ్వామా పిడి వెంకటరమణయ్య, డీపీఓ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు..

# అక్రిడేషన్ల పై జిల్లాలకు త్వరలోనే.మార్గదర్శకాలు జారీ చేస్తాం

**– సమాచారశాఖ ఉన్నతాధికారులను కలిసిన ఏపీయుడబ్ల్యూజే బృందం**




మనగళం, విజయవాడ :వర్కింగ్ జర్నలిస్టులకు ఇచ్చే అక్రిడేషన్ల విషయంలో సమాచార శాఖ ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిపైన జిల్లాలకు తగిన మార్గదర్శకాలు త్వరలోనే జారీ చేస్తామని సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ స్వర్ణలత, జాయిన్ డైరెక్టర్ కిరణ్ తెలిపారు. అక్రిడేషన్ల అంశానికి సంబంధించి ఉత్తర్వులను ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన అనంతరం ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి కంచల జయరాజ్, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు ఏచూరి శివ, విజయవాడ ప్రెస్ క్లబ్ కార్యదర్శి దాసరి నాగరాజు, సీనియర్ పాత్రికేయులు ఏడుకొండలు ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ స్వర్ణలత, జాయిన్ డైరెక్టర్ కిరణ్లలో చర్చించింది. కమిటీ లో జర్నలిస్టుల సంఘాలకు ప్రాతినిధ్యం ఇవ్వటం, విధివిధానాలపైన ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధుల బృందం వారితో సుదీర్ఘంగా చర్చించింది. సమాచార శాఖ ప్రధాన కార్యాలయం నుంచి జిల్లాల్లో ఉన్న సమాచార శాఖ అధికారులకు ఇంకా ఎలాంటి ఆదేశాలు వెళ్లకుండానే ...కొన్ని జిల్లాల్లో అక్రిడేషన్లకు ప్రతిపాదనలు పంపాలని పాత్రికేయులకు ఆయా జిల్లా సమాచారం శాఖ అధికారులు కోరుతున్న అంశాన్ని ఏపీడబ్ల్యూజే నాయకులు సమాచార శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపైన స్పందించిన ఉన్నతాధికారులు ఇంకా జిల్లాలకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని, త్వరలోనే వారికి తగిన మార్గదర్శకాలు జారీ చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వు ల్లోని అంశాలను ప్రాతిపదికగా తీసుకొని ఆయా సంఘాలు కు ప్రాతినిధ్య వహించే అంశాలు, ఉన్ననిబంధనలను, పాటించాల్సిన విధి విధానాలను గురించి సమగ్రంగా జిల్లాలోని సమాచార శాఖ అధికారులకు తెలియజేస్తామని వారు చెప్పారు. వివిధ విభాగాల్లో పనిచేసే ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు అందివ్వడమే ప్రభుత్వ లక్ష్యంగా ఉందని ,పనిచేసే ఏ ఒక్క జర్నలిస్టుకు కూడా అన్యాయం జరగదని వారు హామీ ఇచ్చారు. దీనికి తగిన విధంగానే ప్రభుత్వం మార్గదర్శకాలు రూపొందించిందని వారు తెలిపారు. రాష్ట్రస్థాయి అక్రిడేషన్ల కమిటీ, జిల్లా స్థాయిలో అక్రిడేషన్ కమిటీలు త్వరలోనే ఏర్పాటు చేస్తామని వారు హామీ ఇచ్చారు.

# జీఎస్టీ పై సామాన్యులకు గుడ్ న్యూస్




మనగళం, సామాన్యులకు గుడ్ న్యూస్.. ఇప్పటివరకు ఉన్న నాలుగు జీఎస్టీ స్లాబ్‌లను కేవలం రెండు ప్రామాణిక రేట్లకు తగ్గించాలనే కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనకు మంత్రుల బృందం అంగీకారం తెలిపింది. ప్రస్తుతం జీఎస్టీ రేట్లు 5%, 12%, 18%, 28% స్లాబ్‌లుగా ఉన్నాయి. వీటి స్థానంలో 12%, 28% రేట్లను రద్దు చేసి, కేవలం 5%, 18% స్లాబ్‌లను మాత్రమే కొనసాగించాలని ఈ బృందం నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని బీహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి ప్రకటించారు. ఆయన అధ్యక్షతన జరిగిన సమావేశంలో కేంద్ర ప్రతిపాదనకు +ూవీ ఆమోదం లభించింది. కేంద్ర ఆర్థిక శాఖ ప్రకారం, రేట్ల హేతుబద్ధీకరణ వల్ల పరోక్ష పన్ను వ్యవస్థ మరింత సులభతరం కానుందని తెలిపింది. గృహాలు, రైతులు, మధ్యతరగతి వర్గం, మీూవీజు లకు ఉపశమనం కలుగుతుందని కేంద్రం పేర్కొంది. అలాగే పారదర్శకత పెరగడమే కాకుండా, వృద్ధి ఆధారిత పాలనకు ఇది దోహదం చేస్తుందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా స్పష్టం చేశారు. ప్రస్తుతం 12% స్లాబ్ కింద ఉన్న 99% వస్తువులు అన్నీ 5% స్లాబ్‌కు బదిలీ చేస్తారు. అలాగే 28% స్లాబ్ కింద ఉన్న 90% వస్తువులు 18% స్లాబ్‌లో పరిధిలోకి వస్తాయి. మిగిలిన 5–7 శాతం వస్తువులు, అంటే హానికర వస్తువులు (సిగరెట్లు, టొబాకో, లగ్జరీ వస్తువులు మొదలైనవి)పై ప్రత్యేకంగా 40% వరకు అధిక పన్ను విధించే అవకాశం ఉంది. +శీవీలో ఆరుగురు సభ్యులు ఎవరంటే.. బీహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి (అధ్యక్షుడు) ఉత్తరప్రదేశ్ ఆర్థిక మంత్రి సురేష్ కుమార్ ఖన్నా రాజస్థాన్ ఆరోగ్య మంత్రి గజేంద్ర సింగ్ పశ్చిమ బెంగాల్ ఆర్థిక మంత్రి చంద్రిమా భట్టాచార్య కర్ణాటక రెవెన్యూ మంత్రి కృష్ణ బైరే గౌడ కేరళ ఆర్థిక మంత్రి కె.ఎన్. బాలగోపాల్ బుధవారం జరిగిన ప్రత్యేక సమావేశంలో మరో కీలక అంశంపై కూడా చర్చ జరిగింది.

# సంపాదకీయం

బాలలపై సోషల్ మీడియా నియంత్రణ

నేటి ఆధునిక యుగంలో సామాజిక మాధ్యమాల వినియోగం విపరీతంగా పెరుగుతుంది. వాట్సప్, ఫేస్‌బుక్, ఎక్స్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, యూట్యూబ్ వంటి ఆన్‌లైన్ వేదికలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. సామాజిక, విద్య, ఆర్థిక, రాజకీయ సంబంధిత విషయాల తెలుసుకోవడానికి ఎంతగానో దోహదపడుతున్నాయి. మారుమూల ప్రాంతాల అణచివేయబడిన వర్గాల గొంతును వినిపిస్తున్నాయి. సామాజిక చైతన్యానికి ఊపిరిలూదుతున్నాయి. కానీ రోజురోజుకు జనాలు వాటికి బానిసవ్వడం ఆందోళన కలిగిస్తున్నది. ఒకప్పుడు పెద్దలకే పరిమితమైన ఈ ఆన్‌లైన్ వేదికలు ఇప్పుడు పిల్లల్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఆటపాటలతో సాగే బాల్యం మొబైల్ స్క్రీన్‌లో ఇరుక్కుపోయింది. వీటినుంచి పిల్లల్ని కట్టడి చేయడం తల్లిదండ్రులకు తలనొప్పిగా మారింది. ఈ నేపథ్యంలో గత ఏడాది ఆస్ట్రేలియా ప్రభుత్వం తమ దేశంలో 16 ఏళ్లలోపు పిల్లలు సామాజిక మాధ్యమాలు వినియోగించడంపై నిషేధం విధించింది. ఇప్పుడు ఫ్రాన్స్ కూడా అదే బాటలో నడిచే ప్రయత్నం చేస్తుంది. ఇటీవల తూర్పు ఫ్రాన్స్‌లోని నోజెంట్ పట్టణంలోని ఓ పాఠశాలలో విద్యార్థి దాడి ఘటన తర్వాత 15 ఏళ్ల లోపు వారికి సోషల్ మీడియాను నిషేధించే యోచనలో ప్రభుత్వం ఉందని ఫ్రాన్స్ ప్రధాని పేర్కొన్నారు. ఈ విషయంలో ఇయు నిర్ణయం కోసం వేచి చూస్తున్నామని లేదా తామే అమలు చేస్తామన్న ప్రకటించాడు. ఇలాంటి కఠిన నిర్ణయం తీసుకున్న రెండో దేశంగా ఫ్రాన్స్ నిలిచే అవకాశం ఉంది. సామాజిక మాధ్యమాల కంటెంట్ పిల్లల మనస్తత్వంపై తీవ్రప్రభావం చూపుతుంది. దుష్ప్రవర్తనకు కారణం అవుతున్నాయి. వీటిని నియంత్రించకపోతే భవిష్యత్తు భావి పౌర సమాజం అంధకారమయ్యే ప్రమాదం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి పలు దేశాలు సామాజిక మాధ్యమాలనుంచి పిల్లలను దూరంగా చేయాలని ఆలోచిస్తున్నాయి. మరోవైపు తల్లిదండ్రులనుంచి కూడా ప్రభుత్వాలపై ఒత్తిడి పెరుగుతుంది. పిల్లలు ఎదుగుతున్న దశలో సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమ్స్‌లకు బానిసవడం వలన వారిలో విపరీత ప్రవర్తన, దూకుడు స్వభావం పెరుగుతుంది. విలువలు పతనమవుతున్నాయి.సామాజిక మాధ్యమాల కంటెంట్ పిల్లలను కొన్నిసార్లు తప్పుదారి పట్టిస్తున్నాయి.సామాజిక మాధ్యమాలు తరచూ వీక్షించడం వలన పిలల్లో ఓపిక, సహనం, ఆలోచనశక్తి నశిస్తుంది. విద్య విషయాలలో వెనకబడుతున్నారు. పిల్లలు పెద్దలపట్ల గౌరవం మర్యాద లేకుండా ప్రవర్తిస్తున్నారు. ప్రపంచంలో అత్యధిక జనాభా గల భారతదేశంలో బాలల జనాభా కూడా అధికం. పిల్లలు సామాజిక మాధ్యమాల బారినపడకుండా చూడడం చాలా అవసరం. ప్రభుత్వ పరంగా చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవాలి. 2023లో కర్ణాటక హైకోర్టు పాఠశాల పిల్లలు సామాజిక మాధ్యమాలకు అధికంగా వ్యసనం కావడం, దాని ప్రతికూల ప్రభావాల గురించి ఆందోళనల వ్యక్తం చేసింది. ఈ మేరకు కోర్టు వీటిని వినియోగించడానికి 21 సంవత్సరాల వయోపరిమితిని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. సామాజిక మాధ్యమాల్లో రోజురోజుకు అభ్యంతరకర వ్యాఖ్యలు పెరిగిపోతున్న నేపథ్యంలో వాటి కట్టడికి మార్గదర్శకాలు రూపొందించండనీ అటార్నీ జనరల్‌కు సుప్రీం కోర్టు ఆదేశించింది. పిల్లల్లో నేరప్రవృత్తి, వింతప్రవర్తన పెరుగుతున్న నేపథ్యంలో పిల్లలను డిజిటల్ డిటాచ్ చేయడం అనేది ముఖ్యమైన అంశం. వారు సెల్ ఫోన్లు వినియోగిస్తున్నప్పుడు ఏం చూస్తున్నారో తల్లిదండ్రులు గమనించాలి. వారిలో విపరీత పోకడలను సరిదిద్దాలి. ఇంట్లో కుటుంబ సభ్యులు వారానికి ఒకసారి ఫోన్ హాలిడే పెట్టుకోవాలి. ఇటీవల చత్తీస్‌గఢ్‌లోని రాజ్నంద్ గావ్ జిల్లా గహీరాబేడీ గ్రామ పంచాయతీలో ఓ వినూత్న తీర్మానంచేశారు. గ్రామంలోని పిల్లలు ఫోన్ గేములు ఆడితే తల్లిదండ్రులకు రూ. 3,000 జరిమానా విధిస్తామని ఆంక్షపెట్టారు. ఈ సమాచారం ఇచ్చినవారికి బహుమతిగా రూ. 1,000 అందజేస్తామని కూడా ప్రకటించారు. దీంతో ఆ గ్రామంలో చాలావరకు మార్పు కనిపించింది. ఇలాంటి కట్టడి ప్రతి గ్రామంలో రావాలి. చరవాణి వ్యసనం నుంచి పిల్లలు దూరం చేయాలంటే వారిని ప్రకృతితో మమేకం చేయాలి. కుటుంబ బంధుత్వాలు, విలువల గురించి బోధించాలి. పిల్లలతో కలిసి ఆడుకోనివ్వాలి. భారత్‌లో భావప్రకటన స్వేచ్ఛ పేరుతో సోషల్ మీడియాపై నియంత్రణ లేదు. కానీ స్వేచ్ఛ పేరుతో మితిమీరడం తగదు. పిల్లలు, యువత బాధ్యతయుత వినియోగంతో ముందుకెళ్లాలి. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుతెరిగి నడుచుకోవాలి.

## సిసి రోడ్లు,కాలువలు,విద్యుత్, త్రాగునీటి సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే కి సీపీఎం పార్టీ నాయకుల వినతి



మనగళండోన్ : మున్సిపాలిటీగా ఏర్పడి 20 సంవత్సరాలు గడిచిన శ్రీరామ నగర్(నల్లగుట్ట, హనుమాన్ నగర్ ఏరియాలో) సిసి రోడ్లు, కాలువలు లేక కాలనీలోని రోడ్లన్నీ చిన్నపాటి చెరువులుగా తయారు అవుతున్నాయని,అంతేకాక సరైన విద్యుత్ సరఫరా లేకపోవడంతో పాటు త్రాగునీటి సమస్యలతో కాలనీలోని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్,ఐద్వా నాయకురాలు షేమిమ్ బేగం,అన్నారు.శుక్రవారం పట్టణంలోని శ్రీరామ్ నగర్, వైయస్ నగర్,నల్లగుట్ట ఏరియాలలో స్థానిక ఎమ్మెల్యే జయసూర్యప్రకాశ్ రెడ్డి గారు పర్యటనలో భాగంగా కాలనీలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.. అనంతరం వారు మాట్లాడుతూ 20 సంవత్సరాలు మున్సిపాలిటీగా ఏర్పడి అయినా ఇంకా సిసి రోడ్లు, కాలువలు,సరైన విద్యుత్ సౌకర్యం, త్రాగునీరు లేక కాలనీలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని,వర్ష కాలంలో అక్కడికక్కడే నీరు నిలిచిపోవడంతో కాలనీలోని అనేకమంది అంటూ రోగాల బారిన పడుతూ ఆసుపత్రుల పాలవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు శివారు ప్రాంతాల పేద ప్రజలు నివసిస్తున్న కాలనీల పట్ల మున్సిపల్ అధికారులు కనీస సౌకర్యాలు కల్పించడంలో సీత కన్ను వ్యహరించడం చాలా దుర్మార్గమని వారన్నారు. ఆస్తి ఇంటి నీటి పన్నులు వేల రూపాయలు పేద ప్రజల నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్న మున్సిపల్ అధికారులకు వారికి కనీస సౌకర్యాలు అయిన కల్పించాలన్న ఆలోచన లేకపోవడం చాలా దుర్మార్గమని వారన్నారు. 20 సంవత్సరాల నుండి అనేక పార్టీల మున్సిపల్ పాలక పక్షాలుగా వ్యవహరించిన పేద ప్రజల సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయి కానీ వారి సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని వారు తెలిపారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం దాటిపోయిన మున్సిపాలిటీలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టకపోవడం ఏమిటని వారు ప్రశ్నించారు పేద ప్రజల కనీస సౌకర్యాల పైన మున్సిపల్ అధికారులను ప్రశ్నిస్తే తొమ్మిది కోట్లకు పైగా నిధులు సిసి రోడ్లు కాలువలు ఏర్పాటు చేయడానికి మంజూరు అయ్యాయని గొప్పలు చెబుతున్నారు కానీ కనీస సౌకర్యాల కల్పన మాత్రం ఆచరణకు నోచుకోవడం లేదని వారన్నారు ఇప్పటికైనా ఎమ్మెల్యే గారు స్పందించి శ్రీరామ నగర్(నల్లగుట్ట, హనుమాన్ నగర్ ఏరియా)వైస్సార్ నగర్ కాలనీలోని ప్రజలు ఎదుర్కొంటున్న సిసి రోడ్లు, కాలువలు,సరైన విద్యుత్ సౌకర్యం, త్రాగునీరు సమస్యలు పరిష్కరించి ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో రుక్షణ,ఇర్ఫాన రాజు,బీబీ,హుస్సేన్ బి, తదితరులు పాల్గొన్నారు.

## వార్డులలో సుడిగాలి పర్యటన చేసిన ఎమ్మెల్యే కోట్ల





మన గళండోన్ పట్టణంలోని 8వ వార్డును గౌరవనీయులు శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి గారు సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలు, నీటి సరఫరా, పారిశుధ్య సౌకర్యాలు, రహదారి మరమ్మత్తులు వంటి అంశాలపై సవివరంగా చర్చించారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులను తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని, డోన్ పట్టణ అభివృద్ధి తనకు అత్యంత ప్రాధాన్యం అని ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి సూచనను గౌరవంగా స్వీకరించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

## ప్యాపిలి పట్టణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



మన గళండోన్ ఎమ్మెల్యే గౌరవనీయులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డిలి గారు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమంలో భాగంగా ప్యాపిలి పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా, ప్రజలు నీటి సరఫరా, రోడ్లు, పింఛన్లు, విద్యుత్, ఆరోగ్య సదుపాయాలు వంటి ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే కి వివరించారు. ఎమ్మెల్యే ప్రతి వినతిని శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత శాఖాధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రజలు ఎప్పుడైనా తమ సమస్యలను తెలియజేయవచ్చని సూచిస్తూ, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కళ్లెదుట వైకల్యం కనిపిస్తున్న తక్కువగా ఉన్నట్లు వైద్యులు ఎలా సర్టిఫికెట్ ఇస్తారని ప్రశ్నించారు



మన గళం: పత్రికా సమావేశంలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ గారు మాట్లాడుతూ సదరం సర్టిఫికెట్ల రీ వెరిఫికేషన్ పేరిట కుటుంబ ప్రభుత్వం లక్షలాది మంది దివ్యాంగుల పెన్షన్లు రద్దు చేసిందని సెప్టెంబర్ నెల నుంచి పింఛన్లు ఇవ్వడం లేదని నోటీసులు జారీ చేశారన్నారు. అంగవైకల్యం, మాటలు రాని వారిని కూడా అనర్హులుగా ఈ ప్రభుత్వం పింఛన్లు తొలగించిందని కళ్లెదుట వైకల్యం కనిపిస్తున్న తక్కువగా ఉన్నట్లు వైద్యులు ఎలా సర్టిఫికెట్ ఇస్తారని ప్రశ్నించారు. మానవతా దృక్పథంతో ఆలోచించాలని ఈ పింఛన్ తోనే చాలా కుటుంబాలు ఆసరాగా బతుకుతున్నారని అలాంటి వారి వేదనని అర్థం చేసుకొని తొలగించిన పింఛన్లు వెంటనే పునరుద్ధించాలని లేదంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున వికలాంగుల తరఫున అండగా ఉండి పోరాడుతామని తెలియజేశారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## అతి ఉత్కృష్ట సేవా పథకం ను హెడ్ కానిస్టేబుల్ మాదన్నకు అలంకరించిన డిఎస్పి శ్రీనివాసులు



మన గళండోన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్నటువంటి హెడ్ కానిస్టేబుల్ 203 ఏ. మాదన్న 25 సం, ల విశిష్టమైన సేవల అందించినందుకు గాను భారత ప్రభుత్వంనుంచి “అతి ఉత్కృష్ట సేవా పతకం” లభించింది అని డిఎస్పి తెలిపారు. డోన్ సబ్ డివిజన్ డిఎస్పి పి. శ్రీనివాస్ అధికారికంగా ఆయనకు ఈ పతకాన్ని అలంకరించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి. మాట్లాడుతూ, మాదన్న నిజాయితీ, కృషి, అంకితభావం పోలీస్ విభాగానికి గర్వకారణమని, ఆయన సేవలు యువ పోలీసు సిబ్బందికి ఆదర్శప్రాయమని తెలిపారు.డోన్ టౌన్ పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది అందరూ హెడ్ కానిస్టేబుల్ మాదన్న ని హృదయపూర్వకంగా అభినందించారు.

# పటిష్టంగా గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి

**– మట్టి విగ్రహాలపై ప్రజలకు అవగాహన కల్పించండి – జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




మనగళం, నంద్యాల గణేష్ ఉత్సవాలను పటిష్టంగా నిర్వహించడంతో పాటు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలను జరగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు, గణేష్ కమిటీ సభ్యులను జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో గణపతి ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాతో కలిసి సంబంధిత అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలల్లో భాగంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమన్వయం చేసుకుంటూ విజయవంతంగా నిర్వహించాలి. నంద్యాల చిన్నచెరువులో నిమర్జనం కార్యక్రమం నిర్వహించనున్నందున అక్కడ 5 నిమర్జన పాయింట్స్ ఏర్పాటు చేయడంతో పాటు బండ్ పటిష్ఠంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జన సమయంలో ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని మత్స్య శాఖ అధికారిని, విగ్రహాలు ఏర్పాటు చేసే చోట సరిపడా లైటింగ్ ఉండేలా చూడాలని విద్యుత్ శాఖ వారిని, రహదారుల్లో పాట్ హోల్స్ లేకుండా చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బీ అధికారులను, నిమజ్జన పరిసర ప్రాంతాల్లో శానిటేషన్ పకడ్బందీగా నిర్వహించాలని మున్సిపల్ కమీషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. నిమజ్జన ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాధికారులను, అదే విధంగా నిమజ్జన సమయంలో ఆర్టీసీ బస్సులను నియంత్రించేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ వారిని, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అధిక వర్షాల కారణంగా నీటి ప్రవాహం అధికంగా ఉన్నందున నీటి ప్రవాహాన్ని దృష్టిలో ఉంచుకొని అందుకు తగు చర్యలు తీసుకోవాలని కెసి కెనాల్ అధికారులకు కలెక్టర్ సూచించారు.

ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ గణేష్ ఉత్సవ నిర్వాహకులు విగ్రహ ఏర్పాటుకు గాను గణేష్ ఉత్సవ్.నెట్ లో నమోదు చేసుకోవడం ద్వారా సింగిల్ విండో అనుమతులు ఇవ్వడం జరుగుతోందన్నారు. పెద్ద డిజెల ద్వారా ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. జెసిబి, క్రేన్స్ సరిపడా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకుణ్ణి పూజిద్దాం-పరివర్యాణాన్ని రక్షిదాం అనే జ్యూట్ బ్యాగ్స్ ను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆవిష్కరించారు.

సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, నంద్యాల ఏఎస్పీ మంద జవాలి అల్ఫోన్స్, నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి, జిల్లా అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బుడ్డా రాజశేఖర్రెడ్డి దౌర్జన్యాలపై తీవ్రస్థాయిలో మండి పడ్డ శిల్పా చక్రపాణిరెడ్డి



మనగళం, నంద్యాల :రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం రేపిన కూటమి ప్రభుత్వ శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అటవీ శాఖ అధికారులపై చేసిన దాడులు, దౌర్జన్యాలు హాట్ టాపిక్ గా మారాయి. చట్టానికి ఎవ్వరు చుట్టం కాదని ఎంతటి వారైనా తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యే అయినా క్షమించే ప్రసక్తేలేదని, చట్టం ప్రకారం కేసులను నమోదు చేస్తామని సాక్షాత్తు సీఎం చంద్రబాబు, డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ చెప్పిన మాటలు బూటకం అని మరోసారి రుజువయ్యింది. గిరిజన సామాజికి వర్గానికి చెందిన అటవీ అధికారులు రాములు నాయక్, గురవయ్యలను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తప్పత్రాగి వారిని రాత్రి 10 గంటల నుండి 2గంటల వరకు అటవీశాఖకు చెందిన వారి వాహనంలో తిప్పుతూ వారిని కొడుతూ దుర్భాషలాడుతూ హించడం ఎంతో దుర్మార్థమైన చర్యలని ఇటువంటి ఎమ్మెల్యేపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను నమోదు చేయాలని వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యేలు శిల్పా చక్రపాణిరెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, కాటసాని రామిరెడ్డి, మాజీ ఎంపీ పోచాబ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, శ్రీశైలం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి శిల్పా భువనేశ్వర రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు నంద్యాల పట్టణం పద్మావతినగర్ లోని శ్రీశైలం నియోజకవర్గ వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి దౌర్జన్యాలు, ఆగడాలపై వైఎస్సార్సీపీ నేతలు తీవ్రంగా మండిపడ్డారు. అనంతరం జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాను కలిసి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని మరోసారి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని వైసీపీ నేతలు వినతి పత్రం అందజేశారు. అలాగే జిల్లాలో ఎరువుల కొరత తీవ్రంగా ఉందని, ఎరువులను టీడీపీ గోడవున్లలో ఉంచుకొని కేవలం టీడీపీకి చెందిన వారికే అందిస్తున్నారని, రైతన్నలకు ఎరువులను అందించి తగిన న్యాయం చేయాలని కోరుతూ డీఆర్ కు వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యేలు శిల్పా చక్రపాణిరెడ్డి, కాటసాని రాంభూపాల్ రెడ్డి, కాటసాని రామిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష మాట్లాడుతూ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తప్పత్రాగి రాత్రి విధినిర్వహణలో ఉన్న అటవీ శాఖ అధికారుపై దాడిచేసి దుర్భాషలాడుతూ దాదాపు 4గంటల పాటుగా వారిని అటవీశాఖ వాహనంలో దౌర్జన్యం ఎక్కించుకొని హించిన ఘటనపై కూటమి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని, ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా ఎంతటి వారైనా అధికార పక్షంలో ఉన్నా సరే కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా తోలు తీస్తామంటూ పెద్ద పెద్ద మాటలు చెప్పిన సీఎం చంద్రబాబు నాయుడు నేడు గిరిజన సామాజిక వర్గానికి చెందిన అటవీ అధికారులపై దాడిచేసి హింసించిన టీడీపీ ఎమ్మెల్యేపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను నమోదు చేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సి ఉండగా కేవలం బెయిలబుల్ సెక్షన్లతో కేసులు నమోదు చేసి చేతులుదులుపుకున్నారని, సీఎం చంద్రబాబు మాటల్లో ఒకటి చేతల్లో మరోకటిలా ఉందన్నారు. డీప్యూటీ సీఎం మరియు అటవీశాఖ మంత్రి అయిన పవన్ కళ్యాణ్ సనాతన ధర్మం అంటూ కొత్తపలుకులు పలుకుతున్న ఈయనకు టీడీపీ ఎమ్మెల్యేకు ఒక ధర్మం మరోకరికి ఒక ధర్మంలా ప్రవర్తించడం చూస్తే పవన్ కళ్యాణ్ మాటలు హీరో సినీ మాడైలాగ్ లుగా ఉన్నాయే తప్ప చర్యలు మాత్రం జీరో అయ్యాయని ఎద్దేవా చేశారు. రెడ్ బుక్ రాజ్యాంగంలో టీడీపీ ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి పేరు కనబడలేదా, అతనిపై చర్యలు లేవా అని మంత్రి నారా లోకేష్ ను సూటిగా ప్రశ్నించారు. గతంలో బుడ్డా రాజశేఖర్ రెడ్డి డబ్బులకు అమ్ముడుపోయి ఎన్నికల్లో నిలవలేదని గుర్తు చేశారు. బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆగడాల జాబితాను వెల్లడించారు... ప్రధానంగా నాలుగు హత్యకేసుల్లో ప్రమేయం ఉందని ఆరోపించారు, సొంత పార్టీ నేత మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డిపై దాడి దౌర్జన్యం చేశాడని అన్నారు. బూతురాజా, వసూల్ రాజాగా శ్రీశైలం ప్రజలు ఆయనను పిలుస్తున్నారని, నోరు తెరిస్తే బూతులు తప్ప ఒక మంచి మాటఅయినా రాదని పేర్కొన్నారు. ఇటువంటి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను నమోదు చేయాలని, మరోసారి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై విచారణ చేయాలని దోషులను కఠినంగా శిక్షించాలని తెలిపారు. అలాగే బనగానపల్లె నియోజకవర్గంలో ఇటీవల శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయ ప్రతిష్ట కార్యక్రమంలోమంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సోదరుడు బీసీ భూపాల్ రెడ్డి ఏఆర్ కానిస్టేబుల్ పై చేయి చేసుకోవడం జరిగిందని, అహంకారంతో ఉన్న వీరిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు.

# స్వమిత్వ సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి

**– జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్**



మనగళం, పాణ్యం జిల్లాలో జరుగుతున్న స్వమిత్వ సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ పాణ్యం మండలం, భూపనపాడు గ్రామంలో జరుగుతున్న స్వమిత్వ సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వమిత్వ సర్వే కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని ఈ సర్వే కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి ఈనెల 31వ తేదీ లోపల పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, పంచాయతీ సెక్రటరీలు బృందాలుగా ఏర్పడి సర్వే చేపట్టడం జరుగుతుందన్నారు. మన జిల్లాలో ఆగస్టు 1వ తేదీ నుంచి సర్వే జరుగుతోందని నంద్యాల జిల్లాలో 188 గ్రామాలలో స్వమిత్వ సర్వే చేపట్టడం జరుగుతుందన్నారు. ఇంకా సర్వే టీమ్స్ పెంచి ఆగస్టు 31వ తేదీ లోపల సర్వే పూర్తి చేయాలన్నారు. స్వమిత్వ సర్వే వల్ల ఎటువంటి ఎన్ క్రోచ్ మెంట్ సమస్యలు ఉండవని, ఎవరి ఆస్తి వారికే చెల్లెందుకు ఈ సర్వే ఉపయోగపడుతుందన్నారు. సర్వే పూర్తి అయిన తర్వాత ప్రతి ఒక్కరికి ప్రాపర్టీ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ స్వమిత్వ సర్వే కార్యక్రమం పూర్తయ్యేందుకు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సర్వే మ్యాప్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి లలితా బాయి, ఎంపీడీవో, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా కొరత రాకుండా ప్రత్యేక చర్యలు

**– ఎరువులు బ్లాక్ మార్కెట్ కు తరలిస్తే కఠిన చర్యలు**
**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



మనగళం, నంద్యాల రైతులకు యూరియా కొరత రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. శుక్రవారం అమరావతి సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో రైతులకు యూరియా సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నంద్యాల కలెక్టరేట్లోని విసి హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ సి. .విష్ణు చరణ్, మార్క్ఫెడ్, వ్యవసాయ శాఖ అధికారులు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ రైతులు యూరియా సరఫరా విషయంలో ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అవసరానికి మించి ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. గత ఖరీఫ్ సీజన్ కంటే ప్రస్తుత ఖరీఫ్ సీజన్లోనే ఎరువులను ఎక్కువగా సరఫరా చేశామని రైతులు అవసరం మేరకు యూరియా వాడాలన్నారు. గత సంవత్సరం రైతులకు యూరియా ఎంత అవసరమో ఈ ఏడాది అంతకుమించి యూరియా రైతులకు సరఫరా చేయడం జరిగిందన్నారు. రైతులు రబి సీజన్ కు యూరియా రాదేమో అనే ఒక అపోహతో అవసరానికి మించి యూరియా తీసుకుపోతున్నారని రైతులు అలాంటి అపోహలు పడరాదని ఏ సీజన్ కు సంబంధించిన యూరియా ఆ సీజన్ కు తప్పకుండా సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. క్షేత్రస్థాయిలో యూరియా, ఎరువుల కొరత లేకుండా ఉండేలా విజిలెన్స్ అధికారులు నిఘా పెట్టాలన్నారు. 2025 ఖరీఫ్ సీజన్లో ఎరువుల వినియోగం గణనీయంగా పెరిగిందని రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ శాఖ ప్రణాళికలతో ఎరువుల సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రైతులకు మరింత భరోసా కల్పించేలా మార్క్ ఫెడ్ కు 50 నుంచి 70% ఎరువుల కేటాయింపులను పెంచడం జరిగిందన్నారు. ఎరువులు బ్లాక్ మార్కెట్ కు తరలించినా కృత్రిమ కొరత సృష్టించినా, కఠిన చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ అధికారులకు సూచించారు.

# పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవియన్స్ డే నిర్వహణ

**– ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా**



మనగళం, నంద్యాల పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు ఈ రోజు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవియన్స్ డే నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న 12 మంది పోలీసు సిబ్బంది వారి మ్యూచువల్ ట్రాన్స్ఫర్, మెడికల్ గ్రౌండ్స్, రిక్వెస్ట్ బదిలీల గురించి జిల్లా ఎస్పీ గారికి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ గారు సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇస్తూ సిబ్బంది సమస్యల పరిష్కరానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, శుక్రవారం నిర్వహించే పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమంలో సిబ్బంది వారి సమస్యలను నిర్భయంగా తెలియజేసుకోవచ్చని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. విధినిర్వహణలో సిబ్బంది సతమత పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే లక్ష్యమని తెలియచేసినారు.

# మైక్రోసాఫ్ట్ కార్యాలయంలో గాజా దాడుల నిరసనలు..

మనగళం, : అమెరికాలోని వాషింగ్టన్లోని మైక్రోసాఫ్ట్ రెడ్మండ్ కార్యాలయంలో గాజాపై ఇజ్రాయెల్ దాడులను ఖండిస్తూ ఉద్యోగులు రెండు రోజులుగా నిరసనలు చేపట్టారు. మైక్రోసాఫ్ట్ అభివృద్ధి చేసిన సాంకేతికతను ఇజ్రాయెల్ సైన్యం దుర్వినియోగం చేస్తోందని ఆరోపిస్తూ, సుమారు 35 మంది ఉద్యోగులు ఈ ఆందోళనలో పాల్గొన్నారు. ఈ నిరసనలు కంపెనీ యొక్క బాధ్యతాయుతమైన సాంకేతిక వినియోగం గురించి ప్రశ్నలను లేవనెత్తాయి, అలాగే కార్పొరేట్ నీతి మరియు రాజకీయ సమస్యలపై ఉద్యోగుల ఆందోళనలను హైలైట్ చేశాయి.నిరసనకారులు తమ డిమాండ్లను వ్యక్తం చేయడానికి ఫర్నిచర్ను ధ్వంసం చేయడం, రంగులు చల్లడం వంటి చర్యలకు పాల్పడ్డారు, దీనితో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. మైక్రోసాఫ్ట్ యాజమాన్యం ఈ చర్యలను అసమ్మతిగా భావించినప్పటికీ, నిరసనకారులు తమ సాంకేతికత యుద్ధంలో వినియోగించబడుతున్న తీరుపై నైతిక ఆందోళనలను వ్యక్తం చేశారు. ఈ ఘటన సాంకేతిక కంపెనీలు తమ ఉత్పత్తుల వినియోగంపై ఎలాంటి నియంత్రణ కలిగి ఉండాలనే చర్చను మరింత తీవ్రతరం చేసింది.పరిస్థితి అదుపు తప్పడంతో స్థానిక పోలీసులు జోక్యం చేసుకొని 18 మంది నిరసనకారులను అరెస్టు చేశారు.

## రైస్ పాడవకుండా ఎలా ఉంచాలి..?



మన గళం : ఉదయాన్నే వండిన బియ్యం రాత్రి వరకు పాడవకుండా ఉంచుకోవడానికి కొన్ని చిట్కాలు పాటించాలి. ఈ చిన్న చిట్కాలు పాటించడం ద్వారా బియ్యం రుచితో పాటు తేమను కోల్పోకుండా ఉంచటానికి చాలా ఉపయోగ పడుతుంది. పెద్ద వేడుకలు లేదా రోజువారీ వంటకు ఈ చిట్కాలతో అవసరం ఉంటుంది. ఉదయాన్నే వండిన రైస్ పాడవకుండా తాజాగా ఉంచుకోవడానికి మీరు కొన్ని జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది. ఇది పండగలు, పెళ్లిళ్లు, ఇతర వేడుకల సమయంలో ఉపయోగపడుతుంది. ఈ పద్ధతిని అనుసరించడం ద్వారా రైస్ రుచిగా ఉండడమే కాకుండా.. ఎక్కువసేపు పాడవకుండా ఉంటుంది. రూమ్ లలో అధిక వేడి కారణంగా మనం వండే రైస్ చాలా త్వరగా పాడవుతుంది. ఉదయం వండిన రైస్ ని మధ్యాహ్నం లేదా రాత్రికి ఉపయోగించే సమయంలో అప్పటికప్పుడే తినలేని పరిస్థితి ఉంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఇది ముఖ్యంగా చాలా సమయం ముందే వండిన రైస్ కి అనుకూలంగా ఉంటుంది. రైస్ సరిగ్గా ఉడికించడానికి బియ్యం పూర్తిగా మృదువుగా ఉడికిన సమయంలో ఒక టీస్పూన్ కొబ్బరి నూనెను అందులో వేసి కలపాలి. ఇది రైస్ ని పుల్లలు పుల్లులుగా ఉండేలా చేస్తుంది. కొబ్బరి నూనె వాసన కూడా ఉండదు. రైస్ నూనెతో మృదువుగా తయారవ్వడంతో పాటు రుచికరంగా ఉంటుంది.రైస్ ని వడగట్టిన వెంటనే అదే పాత్రలో ఉంచకూడదు. ఇలా చేస్తే వేడి కారణంగా రైస్ త్వరగా పాడవుతుంది. దీని కోసం ఒక పెద్ద పాత్ర లేదా హాట్ బాక్స్ తీసుకుని దాని లోపల శుభ్రమైన తెల్లని క్లాత్ ని వేయాలి. ఆ తర్వాత వడగట్టిన రైస్ ని క్లాత్ లో పెట్టి, బాగా మూతపెట్టాలి. రైస్ వేడి తగ్గేంతవరకు అలాగే ఉంచితే రైస్ తాజాగా ఉంటుంది. అంతేకాకుండా ఇది వేడి కారణంగా ఉబ్బడం లేదా పాడవ్వడం జరగదు. ఈ విధానాన్ని పాటిస్తే.. రైస్ పూర్తిగా ఉడికినప్పటికీ అది తినడానికి బాగా మృదువుగా ఉంటుంది. ఇలా చేయడం వల్ల రోజువారీ ఉపయోగం మాత్రమే కాకుండా పెద్ద కార్యక్రమాల్లో కూడా ఉపయోగపడుతుంది. మీరు ప్రయత్నించి మీ కుటుంబ సభ్యులందరికీ తెలియజేయండి.

## స్కామ్ అకౌంట్లను గుర్తించడానికి బ్యాంకుల్లో ఏఐ ఆధారిత వ్యవస్థ





మన గళం : ఆన్‌లైన్ మోసాలు, మనీలాండరింగ్‌ను అరికట్టడానికి అన్ని బ్యాంకులలో ఖాతాలలో కృత్రిమ మేధ(ఏఐ) ఆధారిత ధృవీకరణను తప్పనిసరి చేయాలని భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) నిర్ణయించింది. ఈ మేరకు ఆర్‌బీఐ త్వరలో మార్గదర్శకాలను జారీ చేయనుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. మొదట స్కామ్ ఖాతాలను గుర్తించి వాటిని బ్లాక్ చేయడానికి ఆర్‌బీఐ ఓ బ్యాంకులో ఏఐ-ఆధారిత వ్యవస్థను ఉపయోగించి పైలట్ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ సమయంలో సదరు ప్రభుత్వ రంగ బ్యాంకులో మాత్రమే 13 లక్షల ఖాతాలను గుర్తించి బ్లాక్ చేశారు. మార్గదర్శకాలు అమల్లోకి వచ్చిన తర్వాత, ప్రైవేట్, ప్రభుత్వ రంగ బ్యాంకులతో సహా అన్ని బ్యాంకులు మ్యూల్ ఖాతాలను గుర్తించి బ్లాక్ చేయాల్సి ఉంటుంది. తద్వారా ఏ రకమైన అక్రమ బదిలీనైనా అరికట్టవచ్చని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. సైబర్ మోసగాళ్లు సామాన్యులను లక్ష్యంగా చేసుకోకుండా ఉండటానికి ఈ వ్యవస్థ ఎలాంటి టూ-వే లావాదేవీనైనా గుర్తించగలదని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అంతేకాకుండా బ్యాంకింగ్ లైసెన్స్‌లు, వాటి పునరుద్ధరణ దీని పరిధిలోకి వస్తాయని తెలుస్తోంది. ఈ నిబంధనలను పాటించేందుకు ప్రభుత్వం దేశవ్యాప్తంగా భారీ ప్రచారాన్ని కూడా నిర్వహించాలని భావిస్తున్నట్లు సమాచారం.

# చికెన్ ప్రియులకు షాకింగ్ న్యూస్..!



మన గళం : చికెన్ అంటే చాలా మందికి ఎంతో ఇష్టం. ప్రత్యేకంగా ఆదివారం చికెన్ లేకుండా గడపడం కొందరికి అసాధ్యం. ఇది అందుబాటులో ఉండే నాన్ వెజ్ ఆహారాల్లో అందరూ ఇష్టపడేది. కానీ చికెన్ లో కొన్ని భాగాలను తినడం మన ఆరోగ్యానికి హానికరం అని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. చాలామంది కోడి మెడ భాగాన్ని ఎంతో ఇష్టంగా తింటుంటారు. కానీ ఈ భాగంలో కోడి శోషరస వ్యవస్థ ఉంటుంది. శోషరస వ్యవస్థ శరీరంలోని వ్యర్థాలు, బ్యాక్టీరియాలను బయటకు పంపుతుంది. ఈ విషతుల్య పదార్థాలు కోడి శరీరంలో చేరే ప్రమాదం ఉంది. ఈ భాగాన్ని తింటే, వాటిలో ఉండే హానికరమైన పదార్థాలు మన శరీరంలోకి చేరి అనారోగ్య సమస్యలను కలిగించవచ్చు. అందుకే కోడి మెడను తినకూడదు. కోడి తోక భాగం గురించి కొందరు పెద్దగా పట్టించుకోరు. కానీ ఈ భాగం చాలా హానికరమైన క్రిములు, బ్యాక్టీరియాలను కలిగి ఉంటుంది. ఈ క్రిములు తిన్న వెంటనే శరీరంపై ప్రభావం చూపకపోవచ్చు, కానీ ఆ తరువాత ఆరోగ్య సమస్యలకు కారణమవుతాయి. కాబట్టి కోడి తోక భాగాన్ని తినకుండా వదిలేయడం మంచిది. చికెన్ మెడ, తోకతో పాటు, కోడి మొప్పలు తినడం కూడా ఆరోగ్యానికి మంచిది కాదు. కోడి మొప్పల్లో ఆహారం జీర్ణమయ్యే భాగాలు ఉంటాయి. ఈ భాగంలో క్రిములు, హానికరమైన బ్యాక్టీరియా ఎక్కువగా ఉంటాయి. ఈ క్రిములు మన శరీరానికి ప్రమాదం కలిగించే అవకాశముంది. అందువల్ల కోడి మొప్పలను తినడం పూర్తిగా మానేయండి. కోడి ఊపిరితిత్తులు కూడా తినకూడని మరో భాగం. ఈ భాగంలో క్రిములు, వైరస్‌లు అధికంగా ఉంటాయి. ఇవి తింటే శరీరానికి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు కలగవచ్చు. కాబట్టి ఈ భాగాన్ని తినకూడదు. సాధారణంగా చికెన్ శరీరానికి పోషకాలను అందించగల అద్భుతమైన ఆహారం. కానీ ఏ భాగాలు తినాలి, ఏవి వద్దు అన్నదానిపై దృష్టి పెట్టి, ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అవసరం.

# తేనె వల్ల జుట్టు తెల్లబడుతుందా..?



మన గళం :జుట్టు రంగు మెలనిన్ పిగ్మెంట్ వల్ల వస్తుంది. ఇది జుట్టు వేర్లలోని మెలనోసైట్స్ ద్వారా ఉత్పత్తి అవుతుంది. తేనెలో గ్లూకోజ్ ఆక్సిడేజ్ అనే పదార్థం ఉంది. ఇది తక్కువ స్థాయిలో హైడ్రోజన్ పెరాక్సైడ్‌ను ఉత్పత్తి చేస్తుంది. కానీ ఇది జుట్టు రంగు మార్చడానికి సరిపోదు. మనలో కొంతమంది తేనే తలపై పడితే జుట్టు తెల్లబడుతుందని నమ్ముతుంటారు. జుట్టు తెల్లబడటానికి గల అసలు కారణాలను, తేనెకు సంబంధించి ఉన్న తప్పుడు నమ్మకాలపై వైద్య నిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. మన జుట్టు వేర్ల వద్ద ఉండే హేర్ ఫాలికల్స్ లో మెలనోసైట్స్ అనే కణాలు ఉంటాయి. ఈ మెలనోసైట్స్ మెలనిన్ పిగ్మెంట్‌ను ఉత్పత్తి చేస్తాయి. దీని వల్లే జుట్టుకు నల్లటి రంగు వస్తుంది. కొన్ని సందర్భాల్లో జన్యు మార్పులు లేదా వయసు ప్రభావం వల్ల మెలనిన్ ఉత్పత్తి తగ్గిపోతుంది. ఈ పరిస్థితిలో జుట్టు రంగు క్రమంగా తెల్లబడుతుంది. ఇది సహజమైన ప్రక్రియ కాగా.. తేనె వల్ల జుట్టు తెల్లబడడం అనేది శాస్త్రీయంగా అవాస్తవమని నిపుణులు తెలిపారు. తేనెలో గ్లూకోజ్ ఆక్సిడేజ్ అనే పదార్థం చాలా తక్కువ మోతాదులో ఉంటుంది. ఇది నీటితో లేదా తేమతో కలిసినప్పుడు హైడ్రోజన్ పెరాక్సైడ్‌ను ఉత్పత్తి చేస్తుంది. హైడ్రోజన్ పెరాక్సైడ్ రంగు మార్చే లక్షణాలు కలిగి ఉన్నప్పటికీ, తేనెలో ఇది చాలా తక్కువ స్థాయిలో మాత్రమే ఉంటుంది. ముఖ్యంగా తేనె నుంచి వచ్చిన హైడ్రోజన్ పెరాక్సైడ్ జుట్టు రంగును మార్చలేని స్థాయిలో ఉండటం వల్ల, తేనె వల్ల జుట్టు తెల్లబడటం అనేది అసంభవమట. తేనే వల్ల జుట్టు తెల్లబడుతుందని చెప్పడం ఒక అపోహ మాత్రమే. తేనెను తలకు రాయడం వల్ల హానికరమైన ప్రభావాలు ఉండవు. తేనెలో ఉన్న పోషకాలు తల చర్మానికి మేలు చేస్తాయని మాత్రమే శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. అంతేకాకుండా తేనెను నేరుగా తలకు రాసినప్పటికీ.. ఇది జుట్టు రంగును మార్చే శక్తిని కలిగి ఉండదు. తేనెకు సంబంధించిన శాస్త్రీయ పరిశీలనల్లో కూడా ఇలాంటి ప్రభావాలపై ఎలాంటి ఆధారాలు లేవని వైద్య నిపుణులు స్పష్టం చేశారు. తేనే వల్ల జుట్టు తెల్లబడుతుందని నమ్మి దీన్ని దూరంగా పెట్టడం సరైనది కాదు. తేనె ప్రకృతి సమృద్ధి కలిగిన అద్భుతమైన పదార్థం. ఇది ఆరోగ్యానికి, చర్మానికి ప్రయోజనకరమైన గుణాలు కలిగి ఉంది. రసాయన పదార్థాలు కలిగిన రంగులతో పోల్చితే తేనెలో ఉండే హైడ్రోజన్ పెరాక్సైడ్ చాలా తక్కువ మోతాదులో ఉంటుంది. కాబట్టి తేనెను ఉపయోగించడం వల్ల జుట్టు తెల్లబడుతుందని అనుకోవడం శాస్త్రీయంగా అవాస్తవం.

# శ్రీజీ షిప్పింగ్ గ్లోబల్ ఐపీఓకు భారీ స్పందన




మన గళం : జామ్‌నగర్‌కు చెందిన శ్రీజీ గ్రూప్‌కు అనుబంధ సంస్థ శ్రీజీ షిప్పింగ్ గ్లోబల్ లిమిటెడ్ ఐపీఓకు భారీ స్పందన వచ్చింది. రూ.410.71 కోట్ల విలువైన ఈ పబ్లిక్ ఆఫరింగ్ ఆగస్టు 19న ప్రారంభమై ఆగస్టు 21న ముగిసింది. ఈ ఇష్యూ పూర్తిగా ఫ్రెష్ ఇష్యూ రూపంలో ఉండగా, ఒక్కో షేరు ధరను రూ.240 నుంచి రూ.242 మధ్యగా నిర్ణయించారు. లాట్ సైజ్ 58 షేర్లుగా ఉండటంతో, ఒక రిటైల్ ఇన్వెస్టర్ కనీసం రూ.14,616 పెట్టుబడి పెట్టాల్సి వచ్చింది. ఎన్ఎస్ఈ డేటా ప్రకారం, 1.14 కోట్ల షేర్లకు గాను 21.17 కోట్ల షేర్లకు బిడ్లు వచ్చాయి. దీంతో మొత్తం సబ్‌స్క్రిప్షన్ 18.56 రెట్లు నమోదైంది. విభాగాలవారీగా చూస్తే, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు 38.96 రెట్లు, రిటైల్ ఇన్వెస్టర్లు 14.73 రెట్లు, క్వాలిఫైడ్ ఇన్వెస్టర్లు 9.97 రెట్లు సబ్‌స్క్రైబ్ చేశారు. షేర్ల కేటాయింపు ఆగస్టు 22న జరగనుండగా, లిస్టింగ్ ఆగస్టు 26న బీఎస్ఈ, ఎన్ఎస్ఈ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లలో జరుగనుంది. శ్రీజీ షిప్పింగ్ గ్లోబల్ లిమిటెడ్ భారత్, శ్రీలంకలోని 20 ఓడరేవుల్లో డ్రై బల్క్ కార్గో (పొడి సరుకులు) రవాణా, లాజిస్టిక్స్ సేవలు అందిస్తోంది. ప్రస్తుతం సంస్థకు 80కి పైగా వెసెల్స్ (టగ్‌బోట్లు, బార్జ్‌లు, ఫ్లోటింగ్ క్రేన్‌లు), అలాగే 370కి పైగా వాణిజ్య వాహనాలు, ఎర్త్‌మూవింగ్ మెషినరీ ఉన్నాయి. ఐపీఓ ద్వారా వచ్చిన నిధులను కొత్త షిప్‌లు కొనుగోలు చేయడానికి, అలాగే కొన్ని ఋణాల భారం తగ్గించేందుకు వినియోగించనున్నట్లు కంపెనీ ప్రకటించింది.

# ప్రముఖ పారిశ్రామికవేత్త మృతి



మన గళం : భారత సంతతికి చెందిన ప్రముఖ బ్రిటీష్ పారిశ్రామికవేత్త లార్డ్ స్వరాజ్ పాల్ లండన్‌లో 94 ఏళ్ల వయసులో మరణించారు. వయోసంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆయన గత కొన్ని రోజులుగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం (స్థానిక కాలమానం ప్రకారం) లార్డ్ తుదిశ్వాస విడిచారు. యూకేలో కాపారో గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్‌ను స్థాపించిన లార్డ్ అరుదైన భారత్‌లో జన్మించిన బ్రిటీష్ ఇండస్ట్రియలిస్ట్, ఫిలాన్త్రోపిస్ట్‌గా గుర్తింపు పొందారు. పంజాబ్‌లోని జాలంధర్‌లో 1931 ఫిబ్రవరి 18న లార్డ్ స్వరాజ్ పాల్ జన్మించారు. పంజాబ్ యూనివర్సిటీ నుంచి బీఎస్సీ పట్టా పొందారు. అమెరికాలోని మసాచూసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి మెకానికల్ ఇంజినీరింగ్‌లో ఎమ్మెస్సీ పూర్తి చేశారు. అనంతరం తన తండ్రి స్థాపించిన కుటుంబ వ్యాపార సంస్థ అపీజే గ్రూప్‌లో పనిచేసేందుకు భారత్‌కు తిరిగి వచ్చారు. అయితే తన కుమార్తె అంబికా చికిత్స కోసం 1966లో యూకేకి వెళ్లారు. ఆమె మరుసటి ఏడాది లుకేమియాతో మరణించింది. అనంతరం 1968లో యూకేలో కాపారో గ్రూప్ స్థాపించి అక్కడే స్థిరపడిపోయారు. లార్డ్ కాపారో గ్రూప్‌ను స్టీల్, ఇంజనీరింగ్ రంగాలలో గ్లోబల్ ఎంటర్‌ప్రైజ్‌గా విస్తరింపజేశారు. అలాగే, 1975లో బ్రిటన్, భారత్ మధ్య మెరుగైన సంబంధాల కోసం ఇండో-బ్రిటిష్ అసోసియేషన్‌ను ఏర్పాటు చేశారు. వ్యాపార రంగంలోనే కాకుండా లార్డ్ రాజకీయాల్లో మంచి గుర్తింపు సాధించారు. 1996లో లైఫ్ పీర్‌గా నియమితులైన లార్డ్ పాల్.. హౌస్ ఆఫ్ లార్డ్స్‌లో వాణిజ్యం, విద్య, ఉద్యోగవకాశాల కమిటీలలో చురుకుగా పాల్గొన్నారు. ఆ తర్వాత డిప్యూటీ స్పీకర్‌గా, 2009లో ప్రైవీ కౌన్సిలర్‌గా నియమితులయ్యారు. లండన్ జూను మూసివేత నుంచి కాపాడడంలో, పిల్లల విభాగం, ఇతర కార్యక్రమాలకు మద్దతు ఇచ్చారు. అలాగే, తన కుమార్తె అంబికా జ్ఞాపకార్థం అంబికా పాల్ ఫౌండేషన్ స్థాపించి, విద్య, ఆరోగ్య రంగాల్లో అనేక సహాయ కార్యక్రమాలను నిర్వహించారు. లార్డ్ పాల్ బ్రిటన్‌లోని ధనవంతులైన ఆసియన్‌లలో ఒకరిగా ఎదిగి, దశాబ్దాల పాటు వ్యాపారం, రాజకీయాలు, పరోపకారంలో ప్రముఖ వ్యక్తిగా నిలిచారు.

# సమంత గ్యాప్ వెనుక కథేంటి



మన గళం : థియేటర్లో సమంతని చూసి రెండేళ్లు గడిచిపోయాయి. ఖుషి తర్వాత మళ్ళీ దర్శనం జరగలేదు. శుభంకు నిర్మాత కాబట్టి ఏదో చిన్న క్యామియో చేసింది కానీ దాని వల్ల కలిగిన ప్రయోజనం పెద్దగా లేదు. ఇంత గ్యాప్ తీసుకోవడం గురించి సామ్ స్పందించింది. గ్రాజియా ఇండియా అనే ఫ్యాషన్ మ్యాగజైన్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు సంగతులు పంచుకుంది. ఆరోగ్యం మీద ఎక్కువ దృష్టి పెట్టడం వల్లే నటించడం తగ్గించుకున్నానని, సంవత్సరానికి అయిదు సినిమాల్లో నటించడం కన్నా అందరికీ గుర్తుండిపోయే గొప్ప పాత్రలు చేయడం ముఖ్యమని గుర్తించినట్టు చెప్పుకొచ్చింది. సామజిక సేవ గురించి ప్రస్తావించింది. నలుగురు మెచ్చుకునే మంచి పనులు చేసే స్థాయికి చేరుకున్నందుకు సంతోషంగా ఉందంటున్న సమంతా ప్రస్తుతం రక్త్ బ్రహ్మాండ్ అనే వెబ్ సిరీస్ లో నటిస్తోంది. రాజ్ అండ్ డికె పర్యవేక్షణలో ఇది రూపొందుతోంది. ఏవో ఆర్థిక కారణాల వల్ల ఆగిపోయిందనే ప్రచారం జరిగింది కానీ అలాంటిదేమి లేదని ఇటీవలే ప్రొడ్యూసర్లు క్లారిటీ ఇచ్చారు. అయితే షూట్ తిరిగి మొదలయ్యింది లేనిది ఇంకా నిర్ధారణ కాలేదు. రెండు వందల కోట్లకు పైగా బడ్జెట్ ని నెట్ ఫ్లిక్స్ దీని మీద ఖర్చు పెడుతోంది. ఇది కాకుండా మా ఇంటి బంగారం అనే సినిమాని సామ్ గతంలోనే ప్రకటించింది. దీనికి నందినిరెడ్డి దర్శకత్వం వహించొచ్చు. ఇవి తప్ప సమంతా ఇంకే కమిట్ మెంట్స్ ఇవ్వలేదు. రామ్ చరణ్ పెద్దిలో స్పెషల్ సాంగ్ చేస్తుందనే ప్రచారం గాసిప్ గానే మిగిలిపోయింది. అమెజాన్ ప్రైమ్ నిర్మించిన సిటాడెల్ వెబ్ సిరీస్ నిరాశ పరచడంతో సామ్ కొంత బ్రేక్ తీసుకుంది. రాజ్ తో కలిసి ఎక్కువ తిరగడం గురించి పలు పుకార్లకు రెక్కలు వచ్చిన నేపథ్యంలో వాటి గురించి సమంత స్పందించడం లేదు. నాగచైతన్యతో విడాకులు తీసుకున్నాక లైఫ్ పార్ట్ నర్ గా తిరిగి ఎవరిని ఎంచుకుంటుందనే దాని మీద ఇంకా సస్పెన్స్ తొలగలేదు. ఏదో ఒక రూపంలో మీడియా ద్వారా యాక్టివ్ గా ఉండటం మాత్రం సమంత ప్రత్యేకతని చెప్పాలి.



# 'ఆత్మ కథ' ప్రారంభమైంది

మన గళం : జెమిని సురేష్, అఖిలనాయర్ జంటగా రూపొందుతున్న చిత్రం 'ఆత్మకథ'. వారాహి ఎంటర్టైన్మెంట్ ప్రైవేటు లిమిటెడ్ బ్యానర్ పై శ్రీనివాస్ గుండ్రెడ్డి రచన, దర్శకత్వంలో తెరకెక్కుతోంది. సోమేశ్వరరావు నిర్మాత. ఈ చిత్ర స్క్రిప్ట్ను నిర్మాతల మండలి సెక్రటరీ ప్రసన్న కుమార్, జెమిని కిరణ్ చేతుల మీదుగా చిత్ర బృందం అందుకోగా, కెమెరా స్విచ్ ఆన్ చేశారు. జెమిని సురేష్ తల్లి జెమిని సుబ్బలక్ష్మి క్లాప్ కొట్టి చిత్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జెమిని సురేష్ మాట్లాడుతూ, 'నటుడిగా నా 18 సంవత్సరాల కల నేడు నెరవేరబోతుంది. ఓ మంచి కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాను' అని తెలిపారు. 'నాకు అవకాశం ఇచ్చిన డైరెక్టర్‌కి, ప్రొడ్యూసర్‌కి, జెమిని సురేష్‌కి ప్రత్యేక ధన్యవాదాలు' అని నటి అఖిల చెప్పారు. దర్శకులు శ్రీనివాస్ గుండ్రెడ్డి మాట్లాడుతూ,'నేను ఇప్పటికే ఒక హిందీ, నాలుగు కన్నడ చిత్రాలకు, అలాగే ఒక తెలుగు చిత్రానికి దర్శకత్వం వహించాను. ఈ చిత్రంలో జెమిని సురేష్, సమ్మెట గాంధీ రెండు స్తంభాలు వంటి వారు' అని చెప్పారు. 'నేను గ్రేడ్ 6 చదువుతున్నాను. నేను ఇప్పటికే ఐదు వాయిద్యాలను ప్లే చేస్తున్నాను. ఎన్నో సంగీత కోర్సులు కూడా నేర్చుకున్నాను. నాకు అవకాశం ఇచ్చిన మేకర్స్‌కు థ్యాంక్స్' అని సంగీత దర్శకులు శ్రేయాస్ అన్నారు. బలగం విజయలక్ష్మి, చిన్ను, ధనరాజ్, తగుబోతు రమేష్, నూకరాజు, గుర్రపు విజరు కుమార్, డి. సుదర్శన్ రెడ్డి, బాబా శంకర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి ఛాయాగ్రాహకుడు: ఎం.వి.గోపీ, ఎడిటర్: రాఘవేంద్ర రెడ్డి

# విశ్వాసం పెంచిన విశ్వంభర




మన గళం : సరిగ్గా ఏడాది క్రితం టీజర్‌తో విపరీతమైన నెగటివిటీని మూటగట్టుకున్న విశ్వంభర ఏకంగా ఏడాది పాటు సైలెంట్ గా ఉండటం చిరంజీవికి ఎప్పుడూ ఎదురు కాని అనుభవం. విఎఫ్ఎక్స్ మీద ట్రోలింగ్ జరిగే స్థాయిలో కంటెంట్ ఇవ్వడంతో కొంత కాలం పాటు టీమ్ మౌనంగా ఉండిపోయింది. సోషల్ మీడియాలో కామెంట్స్ భరిస్తూ వచ్చింది. మెగాస్టార్ సైతం తప్పెక్కడ జరిగిందో గుర్తించి దానికి అనుగుణంగా మార్పులు చేయమని దర్శకుడు వశిష్ఠకు సూచించడంతో క్వాలిటీ పెరుగుతుందనే నమ్మకం ఫ్యాన్స్ లో కలిగింది. ఇవాళ నిమిషం పాటు ఉండే చిన్న గ్లిమ్ప్స్ ని చిరు పుట్టినరోజు సందర్భంగా వదిలారు. అసుర లక్షణాలున్న రాక్షసుడు ఒక జాతి వినాశనానికి పూనుకుంటే వాడి సమూహాన్ని ఎదిరించేందుకు వచ్చిన ఒక సాహసికుడు చరిత్రలో నిలిచిపోయేలా ఏం చేశాడనే థీమ్ ని వాయిస్ ఓవర్ తో వినిపించి కొన్ని విజువల్స్ చూపించారు. ఫస్ట్ షాట్లో పెద్ద తేలు మట్టి లో నుంచి బయటికి రావడంతో మొదలుపెట్టి చివరి షాట్ లో ఒక పెద్ద కన్నుని చిరంజీవి తన చేతిలో పట్టుకోవడం దాకా కొంచెం డిఫరెంట్ గా అనిపించింది. ఈసారి చాలా తెలివిగా ఎఫెక్ట్స్ తక్కువగా అవసరమున్న సీన్లతో మాత్రమే గ్లిమ్ప్స్ ని కట్ చేశారు. మట్టిలో జరిగే ఫైట్ తాలూకు శాంపిల్స్ ని చూపించి ఆఖర్లో మెగాస్టార్ ని రివీల్ చేశారు. విడుదలకు ఇంకా చాలా టైం ఉంది కాబట్టి ఇంతకంటే ఆశించలేం కానీ తగ్గిపోయిన విశ్వాసాన్ని కొంచెం పెంచడంలో వశిష్ఠ సక్సెస్ అయ్యాడు. కాకపోతే ఇది చాలదు. దీనికన్నా ముందు రిలీజయ్యే మన శంకర వరప్రసాద్ గారు కోసం విశ్వంభరకు కొంత కాలం లో ప్రొఫైల్ మైంటైన్ చేయడం ఖాయం. అంతా బాగానే ఉంది కానీ ఎంఎం కీరవాణి బీజీఎమ్ లో కొంచెం మెరుపు తగ్గిందనిపిస్తుంది. ఫైనల్ స్కోర్ ఇది కాదు కాబట్టి ఇప్పుడే దాని మీద కామెంట్ చేయలేం టెక్నికల్ గా సాలిడ్ కంటెంట్ ఉన్న నమ్మకాన్ని కలిగించిన విశ్వంభరని మళ్ళీ కొత్త అప్డేట్స్ ఫిబ్రవరి నుంచి ఎక్స్ పెక్ట్ చేయొచ్చు.

# భారత షూటర్ల పతకాల పంట.. ఒకే రోజు నాలుగు గోల్డ్ మెడల్స్ కైవసం



మన గళం : కజకస్థాన్‌లో జరుగుతున్న ఏసియన్ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో భారత షూటర్ల పతకాల పంట కొనసాగుతోంది. భారత షూటర్లు గురి చూసి బంగారు పతకాలను కొల్లగొడుతున్నారు. గురువారం ఒకే రోజు నాలుగు స్వర్ణాలు భారత్ ఖాతాలో చేరడం విశేషం. సీనియర్ విభాగంలో 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ టీమ్ ఈవెంట్‌లో రుద్రాంక్ష్ పాటిల్, అర్జున్ బాబుటా, కిరణ జాదవ్‌లతో కూడిన భారత జట్టు గోల్డ్ మెడల్ సాధించింది. ఈ త్రయం 1,892.5 స్కోరుతో చైనా జట్టు(1,889.2)ను వెనక్కి నెట్టి విజేతగా నిలిచింది. సీనియర్ విభాగంలో భారత్‌కు ఇది రెండో స్వర్ణ పతకం. స్కీట్ విభాగంలో అనంత్ జీత్ సింగ్ గోల్డ్ మెడల్ గెలిచిన విషయం తెలిసిందే. చైనా రజతంతో సరిపెట్టగా.. సౌత్ కొరియా(1,885.7) కాంస్యం గెలిచింది. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ వ్యక్తిగత విభాగంలో మాజీ వరల్డ్ చాంపియన్ అయిన రుద్రాంక్ష్ తృటిలో పతకాన్ని కోల్పోయాడు. ఫైనల్‌లో 207.6 స్కోరుతో 4వ స్థానంతో సరిపెట్టాడు. అర్జున్(185.8) 5వ స్థానంలో నిలిచాడు. ఇక టోర్నీలో యువ షట్లర్లు అదరగొడుతున్నారు. అభినవ్ షా గురువారం రెండు గోల్డ్ మెడల్స్(వ్యక్తిగత, టీమ్) సాధించాడు. వ్యక్తిగత 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ జూనియర్ ఈవెంట్‌లో అభినవ్ 250.4 స్కోరుతో అగ్రస్థానంలో నిలిచాడు. అలాగే, టీమ్ ఈవెంట్‌లోనూ సత్తాచాటాడు. నరేన్ ప్రణవ్, హిమాన్షు, అభినవ్ త్రయం బంగారు పతకం గెలిచింది. 1,890.1 స్కోరుతో స్వర్ణ పతకం గెలవడంతోపాటు జూనియర్ విభాగంలో వరల్డ్ రికార్డు నెలకొల్పడం విశేషం. అలాగే, మహిళల జూనియర్ స్కీట్ ఈవెంట్‌లో స్వర్ణం, రజతం భారత షూటర్లకే దక్కాయి. మాన్సి రఘువంశీ 53 స్కోరుతో గోల్డ్ మెడల్ గెలవడగా.. యశస్వి రాథోర్ 52 స్కోరుతో సిల్వర్ మెడల్ సాధించింది.

# హాకీ ఆసియా కప్‌కు భారత మహిళల జట్టు ఎంపిక..



మన గళం : చైనా వేదికగా వచ్చే నెల 5 నుంచి మహిళల హాకీ ఆసియా కప్ జరగనుంది. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే భారత మహిళల హాకీ జట్టును హాకీ ఇండియా గురువారం ప్రకటించింది. మిడ్ ఫీల్డర్ సలీమా టెటే ఈ జట్టుకు కెప్టెన్. ఆమె నేతృత్వంలో 20 మందితో కూడిన జట్టును హాకీ ఇండియా ఎంపిక చేసింది. వచ్చే ఏడాది జరిగే వరల్డ్ కప్‌కు ఈ టోర్నీ క్వాలిఫయర్‌గా ఉండగా.. విజేతగా నిలిచిన జట్టు నేరుగా ప్రపంచకప్‌కు అర్హత సాధిస్తుంది. ఈ నేపథ్యంలోనే హాకీ ఇండియా అనుభవజ్ఞులకు ప్రాధానత్య ఇస్తూనే టాలెంటెండ్ యువ క్రీడాకారిణులకు చోటు కల్పించింది. అయితే, మాజీ కెప్టెన్, గోల్ కీపర్ సవిత పూనియాను పక్కనపెట్టడం గమనార్హం. మరో సీనియర్ క్రీడాకారిణి సుశీల చాన్‌ను కూడా చోటు దక్కలేదు. సెప్టెంబర్ 5న థాయిలాండ్‌తో మ్యాచ్‌తో భారత్ టోర్నీని ఆరంభించనుంది. ఆ తర్వాత 6న జపాన్‌తో, 8న సింగపూర్‌తో ఆడనుంది. మహిళల ఆసియా కప్‌లో కూడా భారత్‌కు మంచి రికార్డే ఉంది. 2004లో తొలిసారి, 2017లో మరోసారి భారత్ విజేతగా నిలిచింది. మొత్తంగా నాలుగుసార్లు ఫైనల్ ఆడింది. 2022లో జరిగిన చివరి ఎడిషన్‌లో భారత్ మూడో స్థానంతో సరిపెట్టింది. ఈ సారి 8 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ మరోసారి ఆసియా చాంపియన్‌గా నిలవాలని భారత్ భావిస్తున్నది. గ్రూపులో డిఫెండింగ్ చాంపియన్ జపాన్‌తో భారత్‌కు గట్టి పోటీ తప్పదు. అయినప్పటికీ సింగపూర్, థాయిలాండ్‌పై భారత్ ఆధిపత్యం ప్రదర్శించే అవకాశం ఉండటంతో తర్వాతి రౌండ్ బెర్త్ ఖాయంగానే కనిపిస్తుంది.

# భారత్-పాక్ మ్యాచ్‌పై కేంద్రం సంచలన నిర్ణయం!



మన గళం : ఆసియా కప్ టోర్నమెంట్‌లో పాకిస్తాన్‌తో భారత్ ఆడుతుందా? లేక బహిష్కరించబడుతుందా? అనే ప్రశ్నతో క్రికెట్ అభిమానులు గందరగోళానికి లోనయ్యారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాక్‌తో అన్ని రకాల క్రికెట్ సంబంధాలు తెంచేయాలన్న డిమాండ్ ఉధృతమైంది. కేవలం అభిమానులే కాకుండా, పలువురు మాజీ క్రికెటర్లు కూడా ఈ విషయంలో గట్టిగా స్పందించారు. "దేశ భద్రతకి మించిన క్రికెట్ ఏదీ లేదు" అని కొందరు వ్యాఖ్యానించారు. దీంతో భారత్-పాక్ మ్యాచ్‌పై అనేక అనుమానాలు, ఊహాగానాలు చెలరేగాయి. అయితే, భారత్ ఆసియా కప్‌లో పాల్గొనాలా? పాక్‌తో తలపడాలా? అనే నిర్ణయం కేవలం ఆటగాళ్లకు గానీ, బీసీసీఐకి గానీ చెందదు. ఇది పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపైనే ఆధారపడి ఉంటుంది. ఈ నేపథ్యంలో కేంద్ర క్రీడల మంత్రిత్వ శాఖ కీలక ప్రకటన చేసింది. మల్టీ నేషనల్ ఈవెంట్ల విషయంలో ఆటను అడ్డుకోబోమని స్పష్టంగా తెలిపింది. ఫలితంగా, సెప్టెంబర్ 14న భారత్-పాక్ మ్యాచ్ జరిగే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. కేంద్రం తాజా నిర్ణయం ప్రకారం, పాకిస్తాన్‌తో ద్వైపాక్షిక సిరీస్‌లు జరగవు. 2012-13లో చివరిసారిగా ఇరు జట్లు ద్వైపాక్షికంగా తలపడగా, ఆ తర్వాత ఆ సంబంధాలు నిలిచిపోయాయి. ఇకపై కూడా బోర్డర్ క్రాస్ సిరీస్‌లను అనుమతించబోమని స్పష్టం చేసింది. అయితే, ఐసీసీ లేదా ఆసియా కప్ వంటి బహుళ దేశాల టోర్నీలలో మాత్రం భారత్ పాకిస్తాన్‌తో ఆడే అవకాశం ఉందని చెప్పింది. అంతేగాక, మల్టీ నేషనల్ ఈవెంట్ల నిర్వహణలో భారత్ కీలక పాత్ర పోషించాలని, పాక్ సహా అన్ని దేశాల అథ్లెట్లు పాల్గొనేలా వీసా ప్రక్రియను సులభతరం చేస్తామని మంత్రిత్వ శాఖ ప్రకటించింది.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310